# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 21 | మార్చి | 2025 | పేజీలు : 21


## సరస్వతీ పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి



- పుష్కర సమాచారం తెలిపేలా ప్రత్యేక యాప్
- అంచనా వ్యత్యాసాలు చేపట్టే పనులపై నివేదిక
- రెండు రోజుల్లో అందించాలి
- ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్
- పుష్కర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

5 లో



# స్టూడెంట్స్.... ఆల్ ది బెస్ట్!

- నేటి నుండి పదవ తరగతి పరీక్షలు
- ఏర్పాటు పూర్తి చేసిన విద్యాశాఖ
- కేంద్రాల వద్ద 163 సెక్షన్
- ఈసారి ఆడిషనల్స్ కు బదులు బుక్ లెట్
- భయం వీడితేనే విజయం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 20, మేజర్ న్యూస్ సూర్య, ఇన్ని రోజులు పుస్తకాలతో కుస్తీ పడ్డ విద్యార్థులు ఇక పరీక్షలకు హాజరుకానున్నారు. నేటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు షురూ కానున్నాయి. ఏడాది పాటు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోబోతున్నారు. అయితే ఇదే సమయంలో విద్యార్థులు టెన్షన్ మిగతా 2లో..



## రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూత

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంతప్రాధాన్యత కల్పిస్తూ అధిక నిధులు కేటాయిస్తుంది
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు
- ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల ద్వారా వారి దామాషా ప్రకారం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క

8 లో

## బల్దియా @ బడ్జెట్‌ను రూ.1071.48 కోట్లు



- బల్దియా బడ్జెట్ ఆమోదించిన కౌన్సిల్
- గ్రేటర్ పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి
- రాజకీయాల కతీతంగా వరంగల్ నగర అభివృద్ధికి కృషి చేయాలి
- మంత్రి కొండా సురేఖ

2 లో





2 లో

మత సామరస్యానికి ప్రతీక

## ఇఫ్తార్ విందు

మంత్రి శ్రీధర్ బాబు

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ ఆర్వో రామకృష్ణ



7 లో



## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

కాటారం, మార్చి 20, మేజర్ సూర్య న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు.. ఆత్మీయత మత సమరస్యానికి ప్రతి కాని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బి ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాటారం సబ్ డివిజన్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హాజరైన దావతులో కాటారం సబ్ డివిజన్లో సుమారు 300 మందికి పైగా ముస్లిం సోదరులు మత పెద్దలు పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. సర్వ మత సారం ఒకటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నాటు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ముస్లిం నాయకులు అజీజ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# స్టూడెంట్స్.... ఆల్ ది బెస్ట్!

మొదటి పేజీ తరువాయి..


పడొద్దని... ఆహార ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. భయం వీడి పరీక్షలు రాస్తే విజయం సొంతమవుతుందని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొంటు న్నారు. పరీక్ష కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఆందోళన వీడి పరీక్ష రాయాలని సూచిస్తున్నారు.

### ఉమ్మడి జిల్లాలో 42,262 మంది విద్యార్థులు

ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్ష కోసం విద్యార్థులను 8.30 గంటల నుంచే కేంద్రాల్లోకి అనుమతిస్తారు. కాగా 9.35 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఈ విషయాన్ని గుర్తించి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ ఆరికట్టేందుకు పకడ్బందీగా నిఘా ఏర్పాటు చేశారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు అందుబాటు ల్లో ఉంచినట్లు వారు తెలిపారు. వారి సమక్షంలో పేపర్ తెరవడం, సీల్ వేయడం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 1225 ఉన్నత పాఠశాలల నుండి మొత్తం 42,262 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీరి కోసం 250 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల కు అన్ని వసతులు కల్పించి నిఘా నీడన పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

### కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి....

విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయా కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, తాగునీరు, వైద్య సేవలు, బెంచీలు వంటివి ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. అయితే గతంలో జవాబుపత్రంగా ఒక జంట పేపర్ ఇచ్చేవారు. ఆ పై విద్యార్థులకు కావాలంటే ఆదనపు జావాబు పత్రాలు ఇవ్వడం ఆనవాయితీగా కొనసాగేది. కానీ ఈ సారి నుంచి 24 పేపర్లతో కూడిన బుక్



లెట్ ఇవ్వనున్నారు. విద్యార్థులు దీనినే సద్వినియోగం చేసుకుని నిర్ణీత ప్రశ్నలకు జవాబులు రాయాల్సి ఉంటుంది. ఇక పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయను న్నారు. పరీక్ష కేంద్రాల్లో తనిఖీ చేసే బృందాలు గతంలో వాహనాలతో సహా పాఠశాలల అవరణలోకి వెళ్లేవారు. కానీ ఈసారి వాహనాలను ఆరు బయటే ఆపి నడిచి వెళ్లాల్సి ఉంటుంది. వాహనాల రాకపోకలతో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారనే సమచారంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

### కేంద్రాల వద్ద 163 సెక్షన్...

పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ బిఎన్ఎస్ఎస్ అమల్లో ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అదే విధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు మైకులు, డిజేలతో ఊరేగింపులు,ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని చెప్పారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్ నెట్ సెంటర్స్ , జిరాక్స్ షాపులు మూసి వేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేసినట్లు సిపి తెలిపారు.

# బల్దియా బడ్జెట్ రూ.1071.48 కోట్లు

వరంగల్ టౌన్ ,మార్చి 20, మేజర్ న్యూస్ సూర్య:వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2025-26 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ రూ.1071 కోట్ల 48 లక్షలఅంచనాలతో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలక వర్గం ఆమోదించింది.ముందుగా మాజీ కౌన్సిలర్ ఏకుల కొర్నేల్ మరణం పట్ల కౌన్సిల్ రెండు నిమిషాలు మౌనం పాటించారు. బడ్జెట్ సమావేశం ప్రారంభించగా బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలను వెల్లడించారు.రూ.1071 కోట్ల 48 లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్ ను సభ్యులు ఏకగ్రీవంగా అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది.ఇందులో రూ.337 కోట్ల 38 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.728 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 600 కోట్లు డీపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు.రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ సర్వతోముఖాభివృద్ధియే ధ్యేయంగా 2025- 26 సంవత్సరపు బల్దియా మహా బడ్జెట్ ను 1071.48 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందన్నారు.అభివృద్ధిలో మనమందరం భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని అన్ని విధాల సుందరంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో. టెల్ పార్క్ , విమానాశ్రయం,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల ఏర్పాటుకు శరవేగంగాముందుకెళ్తున్నట్లు తెలిపారు . రాజకీయాలకతీతంగా వరంగల్ నగరాభివృద్ధికి అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. మంజూరైన బడ్జెట్ ను పూర్తిగా వినియోగించికొని గ్రేటర్ వరంగల్ లోని అన్ని డివిజన్లో సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు వరంగల్ నగర అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. నగరంలోని ఖాళీ స్థలాలకు పన్ను విధించి, అక్రమ కట్టడాలు జరగకుండా అనుమతి పొంది ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటేబల్దియా కు ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. వీధి వ్యాపారులకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి వ్యాపారం చేసుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. డివిజన్లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశనంలో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని



తెలిపారు. అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు.వరంగల్ నగరఅభివృద్ధికి బడ్జెట్ దిక్సూచి అని, ప్రజలపై భారం లేకుండా పాలకవర్గ బడ్జెట్ ను ప్రవేశ పెట్టామన్నారు.వరంగల్ మహానగర పాలకవర్గం కొలువుదీరిన తర్వాత నాల్గవ సారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని, నగర ప్రజలకు ఎలాంటి పన్నుల భారం లేకుండా ఈ ఏడాది 2025-26 ఆర్థిక సంవత్సరం అంచనాలు-వ్యయాలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. బల్దియా బడ్జెట్ లో వాస్తవాలకు దగ్గరగా ఉండేందుకు కొన్ని సవరణలు జరిగిందన్నారు. ఈ బడ్జెట్ డివిజన్ల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ , సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోవరంగల్ నగర అభివృద్ధికి దీర్ఘకాలికమైన ప్రణాళికలు రచించడం జరుగుతోందని పేర్కొన్నారు.బల్దియా స్వంత ఆదాయం ద్వారా వచ్చే 337 కోట్ల 38 లక్షల రూపాయలలో 100 కోట్ల రూపాయలు సిబ్బంది జీత భత్యాలు, 29 కోట్ల 92 లక్షల రూపాయలు పారిశుద్ధ్య నిర్వహణకు, 34 కోట్ల 30 లక్షల రూపాయలు విద్యుత్ చెల్లింపులకు, 33 కోట్ల 74 లక్షల రూపాయలు గ్రీన్ బడ్జెట్ కు, 41 కోట్ల 5 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ విభాగానికి, 21 కోట్ల 15 లక్షల రూపాయలు సాధారణ నిర్వహణకు, కోటి 40 లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి 50 లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు.విలీన గ్రామాలలో, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాలలోని మురికివాడల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 24 కోట్ల 77 లక్షలు , అలాగే ప్రజా సౌకర్యాల కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు వెండింగ్



జోన్లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు రూ. 10 కోట్ల 40 లక్షలు, వార్డుల వారిగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను రూ. 39 కోట్ల 15 లక్షల రూపాయాలు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న 187 కోట్ల రూపాయల స్టాంప్ డ్యూటీ ఫండ్స్ ను ముఖ్యమంత్రి మంజూరు చేయడం వల్ల ఈ సంవత్సరం బడ్జెట్ పెరిగిందని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ,ఎలక్ట్రికల్ వర్కర్స్ లకు జీతభత్యాలు పెంచడానికి స్లమ్ ఏరియాస్ లో అభివృద్ధికి 1/3 బడ్జెట్ కేటాయించుటకు తోడ్పడిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన, ఎస్సీ కుల గణన చేసి అసెంబ్లీలో ఆమోదించినందుకు కౌన్సిల్ పక్షాన మేయర్ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భం గా ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యం గా ఉన్నదని బడ్జెట్ కేటాయింపులపై వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లు, పలువురు కార్పొరేటర్ లు హర్షం వ్యక్తం చేశారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 13 విలీన గ్రామాలలో అభివృద్ధి జరిగేలా నిధులు కేటాయించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో వరంగల్ మహానగరం రూపురేఖలు మారే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. అభివృద్ధి లో కార్పొరేషన్ కు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. బల్దియాలో అభివృద్ధి జరగాలంటే వివిధ పన్నుల సెకరణ ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని అన్నారు. సమావేశంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, డెప్యూటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలను కంటికి రెప్పల సాయిబాబా దేవాలయం





## 38మందిని సర్జరీకి పంపిన దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్

ఏటూరునాగారం. మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు గురువారం రోజున సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శంకర కంటి వైద్యశాల హైదరాబాద్ మరియు రాహుల్ ఐ గేర్ సహకారంతో 150మంది కంటి పరీక్షలు చేసుకోగ 38 మంది సర్జరీ నిమిత్తం హైదరాబాద్ కు ప్రత్యేక వాహనం లో పంపించారు. ఈ సందర్భం గా కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో నాలుగు విడుతలు గా కంటి పరీక్షలు నిర్వహించి 160మందిని సర్జరీ చేయించడం జరిగింది. ప్రస్తుతం 38 మందికి హైదరాబాదులోని శంకర ఐ హాస్పిటల్ కి ప్రత్యేక వాహనంలో పంపించడం జరిగిందని, సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు కంటి సమస్యలతో ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతోనే ప్రతినెల సాయి బాబా దేవాలయం ఆధ్వర్యంలో శంకర ఐ హాస్పిటల్ రాహుల్ ఐ గేర్ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రతినెల ఒకరోజు కంటి పరీక్ష నిర్వహించి సర్జరీ ప్రజలు ఏ ఒక్కరు కూడా ఒక్క రూపాయి చెల్లించకూడదని ఉచితంగానే సర్జరీకి చేపిస్తూ కంటి పరీక్షలు హాజరైన ప్రతి ఒక్కరి కూడా భోజన వసతిని కూడా కల్పిస్తున్నామని వారు అన్నారు. కంటి పరీక్షకు వచ్చిన వారందరికీ కొక్కొండ మాధురి రవి దంపతులు అన్న



ప్రసాదాన్ని కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకట్రావు, కార్యదర్శి బచ్చు సతీష్ దేవాలయం అర్చకులు భానుప్రకాష్ శర్మ , అటిక సతీష్ శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ బృందం, పార్వతి, నిరూపమా, ,దివ్య, జాస్పర్, విజయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు



ఏటూరునాగారం. మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని గురువారం రోజున 3,వార్డుకు చెందిన మాజీ వార్డ్ సభ్యులు సరికొప్పుల మొండయ్య మరణించగా అది తెలుసుకున్న ములుగు జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు వారి ఇంటికి వెళ్లి మొండయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ముండయ్య కుటుంబ సభ్యులైన మండల బీ.ఆర్.ఎస్ నాయకులైన సరికొప్పుల. వెంకటేశ్వర్లు మరియు వారి తమ్ముడు సరికొప్పుల.శ్రీనివాస్ లను ఓదార్చి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు గడదాసు. సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి ,కాకులమర్రి. కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి.రఘు, ఎండి వలీ బాబా, కుమ్మరి .చంద్రబాబు, జాడి.బోజారావు,కాళ్ల రామకృష్ణ, మెరుగు. వెంకటేశ్వర్లు ,వావిలాల ముత్తయ్య,వావిలాల కిషోర్,బాసాని శేఖర్, దేపాక శ్రీరాములు, దడి గల లక్ష్మణ్, కమ్మరి సత్తి, కన్నెబోయిన. రాజు యాదవ్ ,వావిలాల కొము రయ్య,శేషు,భాష శరత్, వావిలాల శ్రీరామ్. నర్సయ్య, మందపల్లి చంద్రం పాల్గొన్నారు.





## ములుగు జిల్లా స్థాయి యువ ఉత్సవ కార్యక్రమంలో యువత పాల్గొనాలి

### చింతల అన్వేష్ డిప్యూటీ డైరెక్టర్ (నెహ్రూ యువ కేంద్రం వరంగల్)

ఏటూరునాగారం. మార్చి 20.మేజర్ న్యూస్ సూర్య : ఏటూర్ నాగారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈనెల 25-03-2025 తేదీన నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ పోస్టర్ రీలీజ్ చేసి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25-03-2025 ములుగు జిల్లాలోని యువతీ యువకులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు పోటీల వివరాలు: యంగ్ రైటర్స్,యంగ్ ఆర్టిస్ట్ ఫోటోగ్రఫీ,ఉపన్యాసం, సంస్కృతిక జానపద నృత్యం( గ్రూప్) ,సైన్స్ ఎగ్జిబిషన్ ( గ్రూప్ మరియు వ్యక్తిగత)దీనిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ ప్రాన్ అనే అంశము పైన ఈ పోటీ లలో పాల్గొనాల్సి ఉంటుందని. అయితే గ్రూప్ ఫోక్ డాన్స్ మరియు ఫోటోగ్రఫీ కాంపిటీషన్ లో పంచ్ ప్రాన్ అంశం వర్తించదు. ఉత్సాహమైన ఫోటోగ్రాఫర్లు అదే రోజు తమ తమ చేరవాణి, మరియు వారు తెచ్చుకున్న మొబైల్ కెమెరాల తో పోటీ ప్రదేశంలో ఇచ్చిన థీమ్స్ ని ఫోటోలు తీసి చూపించడం జరుగుతుందని. దానినీ వివరించాల్సి ఉంటుందని. తెలియజేశారు. గ్రూప్ ఫోక్ డాన్స్ లో కనీసం పదిమంది ఉండాలి మరియు సైన్స్ మేల గ్రూప్ లో అత్యధికంగా 5 మంది మాత్రమే కలిగి ఉండాలి. ఈ కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ, మరియు తృతీయ నగదు బహుమతి తోపాటు ప్రశంస పత్రం అందజేయడం జరుగుతుంది అని తెలియజేశారు. కావున ములుగు జిల్లాలోని యువజన సంఘాలు మరియు కళాశాల విద్యార్థులు తమ యొక్క పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలియచేశారు. పూర్తి వివరాల కొరకై 9908069469 9502449469 . గల నెంబర్లకు తెలియజేయగలరని ఈ ప్రకటన లో కోరారు.

## గీసుగొండలో ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



గీసుగొండ మార్చి 20 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్టాపన పంచమ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు బోనాలతో బొడ్రాయి అమ్మవారి ప్రాంగణానికి తరలివచ్చి బోనాలు సమర్పించారు. వేదపండితులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య నాభిశిల పంచమ వార్షికోత్సవ పూజలు గ్రామస్తులు నిర్వహించారు. గ్రామ దేవత బొడ్రాయి వద్ద గ్రామంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా అభిషేకాలు,సామూహిక కుంకుమార్చన విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు.గ్రామ దేవతను దర్శించుకున్న ప్రజలు పాడిపంటలు, గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ముందుగా వేద పండితులు బొడ్రాయి, కుంకుమార్చన విశిష్టతను వివరించారు. గ్రామంలోని మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## తహశిల్దార్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



తాడ్వాయి మర్చి 20మేజర్ న్యూస్ సూర్య: మండల నూతన తా హసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబు గురువారం స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసీ శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ దొర,మంకిడి నరసింహ స్వామీ,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి నరేష్,వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చట్టవ్యతిరేక కార్యకలపాలాపై ముందస్తు సమాచారం సేకరిండమే మీ లక్ష్యం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

హనుమకొండ, మార్చి 20 ,మేజర్ న్యూస్ సూర్య: చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తూ సమాచారాన్ని సేకరించడం స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గురువారం వరంగల్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది తో పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముందుగా పోలీసు అధికారులు నిర్వహిస్తున్న విధుల తీరు తెన్నులపై సిపి అడిగి తెలుసు కున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడతూ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఖచ్చితమైన సమాచారాన్ని ఖచ్చితమైన సమయానికి అందజేయాలన్నారు. స్థానికంగా ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని, రౌడీ షీటర్ల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయడం, భూకజ్జా దారులకు పాల్పడే వారి సమాచారాన్ని సేకరించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో ఎక్కువ సమాయాన్ని కేటాయించాలని, భవిష్యత్తులో జరిగే సంఘటనలపై నిఘా ఉండాలని తెలిపారు. తక్కువ మాట్లాడుతూ ఎక్కువ సమాచారాన్ని సేకరించాలని, పాస్పోర్ట్ విచారణ త్వరగా పూర్తి చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ముఖ్యంగా నీజాయితీగా పనిచేయాలని, ప్రతిభ కబరిచిన వారికి రివార్డు అందజేస్తామన్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తీ ప్రతిష్టలు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పైనే అధారపడి ఉన్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు జితేంద్ రెడ్డి, పార్ధసారధి, రాజు, గురుస్వామి, శేఖర్, సంజీవ్,చంద్రమోహన్,డి.ఏ.ఓ ఇషాక్తో పాటు ఎస్.ఐలు, ఏ.ఎస్.ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు పాల్గోన్నారు.



# భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి



**రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి సురేఖ**

హనుమకొండ, మార్చి 20 ,మేజర్ న్యూస్ సూర్య: వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి చెయ్యాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ , హనుమకొండ,జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రి కి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్



వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు



**నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు మొదలు**

**పరీక్షల్లో తొలిసారి బుక్లెట్ విధానం**

**పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా**

**అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా 144 సెక్షన్ అమలు**

**వేసవికాలం దృష్ట్యా పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, వైద్య శిబిరాల ఏర్పాటు**

**మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**





ఇనుగుర్తి, మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఎంపికైన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా వంటి పలు రకాల సౌకర్యాలకు ఏలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని,పరీక్ష జరిగే సమయాలలో పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ల మూసివేత, 144 సెక్షన్ అమలు తదితర అన్ని విషయాలు సంబంధిత తాహాశీల్దార్,చీఫ్ సూపర్డెంట్, విద్యాశాఖ అధికారి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.పరీక్షల సమయాలలో ప్రయాణ సదుపాయం టైం టు టైం బస్సులు నడపాలని తెలిపారు.వేసవి కాలం నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు, ఓఆర్ఎస్ లు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో గురిజాల హరిప్రసాద్,

# సరస్వతీ పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి



కాళేశ్వరం మార్చి 20 (మేజర్ న్యూస్ సూర్య): సరస్వతీ పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని పుష్కర సమాచారం తెలిపేలా ప్రత్యేక యాప్ తయారు చేయాలని అంచనా వ్యత్యాసాలు చేపట్టే పనులపై నివేదిక రెండు రోజుల్లో అందించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ అధికారులను ఆదేశించారు.కాళేశ్వరంలో మే 15 నుండి 26వ తేదీ వరకు జరగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితర అధికారులు గురువారం ఈఓ కార్యాలయంలో సమీక్షించారు. పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. సరస్వతి విగ్రహం ఏర్పాటుకు స్థలం నిర్ణయించడం, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, పురుషులు, మహిళల కోసం శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.గోదావరి హారతికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు., విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తిచేయాల్సిన శాశ్వత, తాత్కాలిక పనులకు ముందుగానే షెడ్యూల్ తయారు చేసుకోవాలని, సిబ్బందిని పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. విస్తృత ప్రచారానికి అంబాసిడర్ ను నియమించాలని సూచించారు పుష్కర 12 రోజుల కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని ఈఓను ఆదేశించారు. వేడి దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం గోదావరిలో చలువ పందిళ్లు





ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరిలో నీని నిల్వలను పరిశీలించాలని తెలిపారు. సత్రం పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రముఖ ప్రాంతాలలో ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని సూచించారు. గోదావరిలోకి భక్తులు వెళ్ళకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అంతకు ముందు విఐపి ఘాట్, గోదావరి ఘాటు వద్ద చేపట్టనున్న పనులను, సత్రం పనులను పరిశీలించారు. తదుపరి ఈఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంజినీరింగ్ శాఖల ద్వారా చేపట్టనున్న పనుల ప్రగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, ఎస్పీ కిరణ్ ఖరే, దేవస్థానం ఆర్జేసీ రామకృష్ణారావు, పంచాయతిరాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, దేవస్థానం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పండ్ల మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి మార్కెట్ ను ప్రారంభించిన మంత్రి

నేను మామూల, మార్చి 20 ,మేజర్ న్యూస్ సూర్య:పండ్ల మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.గురువారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ పరిధిలో గల ముసలమ్మ కుంటలో పది ఎకరాల విశాలమైన విస్తీర్ణ స్థలంలో ఏర్పాటు చేసిన పండ్ల మార్కెట్ ను వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి మంత్రి ప్రారంభించారు. మార్కెట్లో మామిడికాయల వేలం ప్రక్రియను మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతి పెద్దది ఏనుమాముల మార్కెట్ అని, ఈ మార్కెట్ కు ఆనుకొని ప్రత్యేకంగా పండ్ల క్రయవిక్రయాల కొరకు ప్రభుత్వం కేటాయించినపది ఎకరాల స్థలంలో ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సహకారంతో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండే విధంగా మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుండి నిధులుగా మంజూరుకి కృషి చేస్తామని మంత్రి తెలిపారు.మార్కెట్ కు వచ్చే రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించుటకు తన నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్ చేరుకోవడానికి జి డబ్ల్యూ ఎం సి ద్వారా రోడ్డు వేయిస్తామన్నారు.మార్కెట్ ఏర్పాటు వల్ల ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేయడం వల్ల రైతులు పండించిన మామిడి పంటకు మంచి ధర పొందే అవకాశం ఉందన్నారు. మామిడికాయ వ్యాపార లావాదేవీలకు స్థలం లేకపోవడం వల్ల గత నాలుగు సంవత్సరాలుగా ప్రైవేట్ స్థలంలో నిర్వహిస్తున్నారని, వరంగల్ జిల్లా నుండే కాకుండా పరిసర జిల్లాలైన ఖమ్మం సత్తుపల్లి కరీంనగర్ చిత్తూర్ జగిత్యాల సూర్యాపేట జిల్లాల





నుండి మామిడి పండ్లు విక్రయించుటకు వచ్చే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతోపాటు ఆదాయం పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మికుల అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారికి మార్కెట్లో కనీస సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వాట్సాప్ గ్రూప్ ద్వారా వ్యవసాయనాలు లేకుండా పండ్లను పండించడంపై సూచనలు చేస్తున్న పట్ల కలెక్టర్ ను అభినందించారు. లాభాలకు బదులుగా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్గానిక్ పండ్లను పండించాలని మంత్రి కోరారు. ప్రణాళికబద్ధంగా మార్కెట్ ను అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి నిధులు మంజూరు చేయిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రత్యేకంగా పండ్ల కొరకు ఏర్పాటు చేసిన హోల్సేల్ మార్కెట్లో ప్రణాళిక బద్ధంగా పోలీస్ స్టోరేజ్ మంచినీటి సౌకర్యం గోడౌన్ క్యాంటీన్ విద్యుద్దీకరణ ఏర్పాటు చేయుటకు గాను మార్కెటింగ్ ఉద్యానవ వనాల శాఖల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ పది ఎకరాల విస్తీర్ణస్థలంలో రైతుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పండ్ల మార్కెట్ విక్రయాలు జరిపి ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మార్కెట్లో అన్ని వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్లో వెంటనే కనీస సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ఫండ్స్ నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.ఈ సందర్భంగా అధిక మామిడి పంట పండించిన రైతులకు మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్లు సన్మానించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వ్యవసాయ శాఖ శ్రీనివాస్ , డిప్యూటీ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్రావు, ఫ్రూట్ మర్చంట్ ప్రెసిడెంట్ వెల్ది సాంబయ్య, ట్రేడర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని రక్షించాలని

## వాటర్ ట్యాంక్ ఎక్కిన దళిత సంఘ నేతలు

నర్సంపేట, మార్చి 20,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలోని సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిని రక్షించాలని గురువారం రోజున వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలియచేసిన దళిత సంఘుల నేతలు.రోజు రోజుకి నర్సంపేట పట్టణం ప్రభుత్వ భూమిలకు రక్షణ లేకుండా పోతుంది.అధికార పార్టీ నాయకులు సహకారం తోనే నిర్మాణాలు జరుగుతున్నాయి అని దళిత సంఘనేతలు ఆరోపణలు చేస్తున్నారు.దానికి రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. భూమి లేని వాడు గుడిసె వేస్తే ఆగమేగాల మీద తొలగించే అధికారులకు ప్రభుత్వ ఉద్యోగి నిర్మిస్తున్న నిర్మాణం కనిపించడం లేదా అధికారం ఉన్న నాయకుల సహకారం ఉంటే ప్రభుత్వ భూములు అప్పనంగా ఆక్రమించొచ్చా అంటూ ప్రశ్నిస్తున్నాయి దళిత సంఘాలు. గతంలో జిల్లా కలెక్టరు ఇచ్చిన ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అధికారులకు ప్రభుత్వ భూమి రక్షణ కోసం వారి పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు.గత కొన్ని రోజులుగా ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు జరుగుతున్నాయి అని చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదు అందులో ఉన్న మతలబు ఏమిటో చెప్పాలి.ప్రభుత్వ భూమి రక్షణ కోసం వారికి ఏమైనా కావాలంటే కూడా మనిషికో రూపాయి వేసుకొని ఇస్తాము అంటు వారి అవేదన చెందుతున్నారు. చివరకి 121 ప్రభుత్వ భూమి రక్షణ కోసం పెట్రోల్ డబ్బాతో వాటర్ ట్యాంక్ ఎక్కి అధికారుల పై ఒత్తిడి తెచ్చారు.చేసేది లేక అధికారుల అక్రమ నిర్మాణం తొలగించే ప్రయత్నం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూమి రక్షణ అధికారులు ముందుకురావాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



# ఒకే దేశం ఒకే ఎన్నిక పై విస్తృత ప్రచారం చేయండి

### పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం


### బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

తాడ్వాయి మర్చి 20మేజర్ న్యూస్ సూర్య: ఒకే దేశం ఒకే ఎన్నిక పై విస్తృత ప్రచారం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. గురువారం మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ అధ్యక్ష తన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం వల్ల దేశం అభివృద్ధి చెందుతుందని ఎన్నికలపై ఎన్నికల కమిషన్ కి ఖర్చు తగ్గుతుందని, 5 సంవత్సరాల పరిపాలన అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని తద్వారా దేశం రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని అని అన్నారు.ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవీంద్ర చారి, భర్తపురం నరేష్,అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకట్, గోవిందరావ్ పేట మండల అధ్యక్షులు మార్క సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ డ్యాగల సలేందర్, కొర్నిబెల్లి సేనా పతి,చిన్న, ఆలేం శ్రీను,ఎరుకల శ్రీను,దిలీప్, రఘు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు



వెంకటాపురం నూగూరు, మార్చి 20 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం, మండలంలో టెన్త్ పరీక్షవిద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లను చేశారు. అలాగే మంచినీటి వసతి, విద్యుత్తు ఆరోగ్య సంరక్షణ కొరకు ఏఎన్ఎం లను ఏర్పాటు చేయటం జరిగినది ఇతర సౌకర్యాలను ఏర్పాట్లు చేయడం జరిగింది మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 135 మంది విద్యార్థులు,



చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలలో 140 మంది మొత్తం 27 5 మంది విద్యార్థులకు పరీక్షలు రాయను న్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తారు. వెంకటాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాలకు చీఫ్ సూపర్డెంట్ గా ఎస్వీ ఆనందరావు, డి వో గా కె రవీందర్ చిరుతపల్లి పరీక్షా కేంద్రానికి ఛీప్ సూపర్డెంట్ గా ఎం. సోమ్లా డి ఓ గా ఎల్ వేణుగోపాల్ లతో పాటు ఇతర అధికారులను నియమించడం జరిగింది. మండల తహసిల్దార్ పి. లక్ష్మీ రాజయ్య వెంకటాపురం మండల కేంద్రంలో ఏర్పా టు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించడం జరిగింది అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. మండల విద్యాశాఖ అధికారి జీవివి సత్యనారాయణకూడా రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందిఈ సందర్భంగా పోలీస్ శాఖ పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు పరీక్షలు సజావుగా జరగడానికి పోలీసు వారు బందోబస్తు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

# సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్ద పీట

### బి.సి,ఎస్సీ బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ లీగల్ సెల్ హర్షం

వరంగల్ లీగల్ మార్చి 20 :మేజర్ న్యూస్ (సూర్య) : టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పిలుపు మేరకు బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ను ఆమోదించినందుకు కాంగ్రెస్ వరంగల్, హనుమకొండ జిల్లాల లీగల్ సెల్ నాయకులు గురువారం అంబేద్కర్ బార్ అసోసియేషన్ హాలులో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. సామాజిక న్యాయానికి కుల జనగణన ఎక్సరే లాంటిదని, సామాజిక న్యాయమే తన జీవిత లక్ష్యమని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి, అసెంబ్లీ ఎన్నికల వేళ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, బి.సి ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటినా 60 శాతం పైగానున్న బి.సి జనగణన చేయకపోవడం దుర్మార్గమని, అణగారిన వర్గాల దుస్థితిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ బి సి ల కోసం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు, ఎస్సి ల కోసం ఎ బి సి వర్గీకరణ బిల్లును ఒకేరోజు అసెంబ్లీలో తీర్మానం చేయడం గొప్ప విషయమని అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బి.సి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్,మహేష్ గౌడ్,కొండ సురేఖ,మధుయాష్కీ ఇతర మంత్రులకు తెలంగాణ అణగారిన వర్గ ప్రజలు రుణపడి ఉంటారని, అసెంబ్లీలో బిల్లు తీర్మానంతోనే బి.సి లు ఆగిపోరాదని రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టం చేసే వరకు పోరాటం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన




ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన న్యాయవాదులు బి.సి రిజర్వేషన్లు చట్టం అయ్యే వరకు మరో తెలంగాణ ఉద్యమం లాగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ముద్దసిర్ అహ్మద్ ఖయ్యుమి, కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,రాష్ట్ర కన్వీనర్లు కూనూరు రంజిత్ గౌడ్, పిల్లి కార్తీక్,కందుకూరి రజనీకాంత్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు, పులి సత్యనారాయణ, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, గునిగంటి శ్రీనివాస్, దయాన్ శ్రీనివాస్,కొక్కొండ రమేష్,సిద్దునాయక్,చిర్ర రాజు,రమేష్ నాయక్,సురేష్,ఎగ్గడి సుందర్ రామ్, పల్లె ప్రశాంత్, శ్రీలత, ప్రియాంక, తులసిగారి రాజబాపు,అమృత రావు,దండు మోహన్,హరీష్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



మల్హర్, మార్చి20 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొత్త రుద్రారం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవంతో పాటు పాఠశాల వార్షిక దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులు పాఠశాల నిర్వహణ, తరగతుల బోధనను చాకచక్యంగా నిర్వహించారు. విద్యార్థులు బోధన అనంతరం సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు అనిశెట్టి శైలజ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ప్రతి పనిని బాధ్యతగా తీసుకొని క్రమశిక్షణతో నిర్వహించాలని అప్పుడే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని చెప్పారు. ఐదవ తరగతి విద్యార్థులు పాఠశాల నిర్వహణ బాధ్యత చాలా చక్కగా నిర్వహించారని విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రగిరి శ్యామల మరియు ఉపాధ్యాయులు అరుణ, శ్రీధర్, వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది

### కాంగ్రెస్ పార్టీ నాయకులు

### రిజర్వేషన్ల పెంపు పట్ల హర్షం

### దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

మల్హర్, మార్చి20 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రం లో సమగ్ర కుల గణన చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని హనుమాన్ సెంటర్ వద్ద పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితెల రాజయ్య, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చి డప్పు చప్పుల్లతో సంబరాలు





జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్ర లోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అని అన్నారు. మానిఫేస్టో కమిటీ చైర్మన్ గా దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 33 జిల్లాలో పర్యటించి మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులకు అవసరమైన మానిఫేస్టో రూపొందించడం జరిగిందని గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఆర్థిక క్రమశిక్షణతో ఒక్కొక్కటి అమలు చేయడం జరుగుతుందని ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేసి తీరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐత రాజిరెడ్డి, మాజీ జడ్పిటిసి కొండ రాజమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, మాజీ సర్పంచ్ దన్నపునేని అశోక్ రావు, కేసారపు చంద్రయ్య, జక్కుల వెంకటస్వామి యాదవ్, మేనం సతీష్, అడ్వాల శ్రీనివాస్, మహేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సవేంధర్, మేనం శ్రీనివాస్, బత్తుల తిరుపతి, రాగం రమేష్, రావుల ఆంజనేయులు, పల్లెర్ల మధు, మేడగాని చంద్రమౌళి, బీర్నేని దుర్గాప్రసాద్,రాజసమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్దే ప్రభుత్వ ఏకైక లక్ష్యం

## పలు వార్డుల్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



తొర్రూరు మార్చి 20 మేజర్ న్యూస్ (సూర్య) :స్థానిక పట్టణంలోని పలు వార్డులలో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి మున్సిపల్ అధికారులు, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న రోడ్ల వల్ల స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆ పనులను, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా సమస్యలను స్థానిక ప్రజలు పట్టణంలో ఉన్న తాగునీటి సమస్య, డ్రైనేజీ లీకేజీలు, మురుగు కాల్వల నిర్వహణలో లోపాలు తదితర అంశాలను ఎమ్మెల్యే కి వివరించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే , సంబంధిత మున్సిపల్ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్దే మా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలను వేగంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తయ్యేలా అధికారులపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రహదారులు, డ్రైనేజీలు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి ఆమె సూచించారు. పట్టణంలో మురుగు కాల్వలు మళ్లీ పూడిపోకుండా ప్రణాళికా బద్ధంగా శుభ్రం చేసి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి దేవేందర్ రెడ్డి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపాలిటీ కార్మికులకు ఒక్కపూట పనిదినం కల్పించాలి

### సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్

నర్సంపేట, మార్చి 20,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మున్సిపాలిటీ సానిటరీ కార్మికులకు ఒక్కపూట పని కల్పించాలని మున్సిపాలిటీ కార్మికులు మున్సిపాలిటి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజుకి వినతి పత్రం ఇచ్చారు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న సానిటరీ కార్మికులు ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన వేసవి కాలంలో కార్మికులు ఎండ దెబ్బకి గురవుతున్నరు, సుమారు 40 డిగ్రీల ఎండ తీవ్రత వల్ల ఇప్పటికే ఇద్దరు కార్మికులు ఎండ దెబ్బ కొట్టడం వలన హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.ఎండలను దృష్టిలో పెట్టుకొని కార్మికులకు ఒక్కపూట పనిని కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో చిలపాక యశోద, హన్మకొండ మరియా, ఉమా ఉపేంద్ర, ఎల్లమ్మ, ఎలీషా పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

### లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ ఆర్వో రామకృష్ణ



స్టేషన్ ఘనపూర్, మార్చి20,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న పర్వతం రామకృష్ణ ను గురువారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. చిల్పూరు మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు వారి ఇంటి రిజిస్ట్రేషన్ కొరకు సబ్ రిజిస్టర్ సంప్రదించగా ఒక్క డాక్యుమెంట్ కి 11 వేల రూపాయల చొప్పున రెండు డాక్యుమెంట్లకు 22000 డిమాండ్ చేశాడు. అంత చెల్లించలేమని బాధితులు చెప్పడంతో 20వేల కంటే తక్కువ తీసుకోనని ఎస్ ఆర్వో తెగేసి చెప్పాడు.దీంతో బాధితుడు బట్ట మేకల శివరాజు ఏసీబీ అధికారులను సంప్రదించడం జరిగింది. దీంతో సబ్ రిజిస్టార్ తన ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ ద్వారా 20,000 రూపాయలు లంచంగా తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.వారినినేటి ఉదయం ఏసీబీ కోర్టులో నిందితులను హాజరు పరుస్తామని తెలిపారు. డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా పనులు చేయడానికి లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీఐ సట్ల రాజు,ఎల్ రాజు,ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## బూత్ లెవల్ ఏజెంట్ లను నియమించండి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 20 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ లెవల్ ల్లో తమ ఏజెంట్స్ లను నియమించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు బూత్ లెవల్ ఏజెంట్ నియామకం, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 పైన గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్₹ సమావేశాన్ని ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 865 పోలింగ్ కేంద్రాలలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీ కి చెందిన బూత్ లెవల్ అధికారిని నియమించాలన్నారు జనవరి 6 న ఓటరు జాబితా ని అన్ని పోలింగ్ స్టేషన్ లలో అందుబాటులో పెట్టడం జరిగిందని,నవంబర్ 29 తరువాత నుండి ఇప్పటి వరకు కొత్తగా ఓటరు నమోదు కోసం అలాగే ఓటరు లిస్ట్ లో మార్పులు, చేర్పులు కోసం 3 నియోజకవర్గాల నుండి 13104 దరఖాస్తు లు వచ్చాయాన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతీ ఓటరు కి ఆధార్ కార్డు అనుసంధానం చేసే ప్రక్రియ ను



జిల్లాలో నేటి నుండి మొదలు పెట్టామన్నారు సమావేశం లో కలెక్టరెట్ ఏవో మన్సూర్, ఎలక్షన్ సెక్షన్ అధికారి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నుండి భాస్కర్, బి ఆర్ ఎస్ నుండి రవి, బి జె పి నుండి విజయ భాస్కర్, సి పి ఏం నుండి రమేష్, బి ఎస్ పి నుండి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల జ్ఞాన ప్రదర్శనతో మరింత విజ్ఞానం పెపొందుతుంది

### ప్రధానోపాధ్యాయులు వెంకటేష్

నెల్లికుదురు మార్చి20 మేజర్ న్యూస్ (సూర్య) : విద్యార్థులు పెంపొందించుకున్న జ్ఞానంతోచేసిన ప్రదర్శన మరింత విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి ఎంపియుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తన సొంత ఖర్చులతో విద్యార్థులతో విజ్ఞాన ప్రదర్శన సృజనోత్సవాలను ఘనంగా



నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ సృజనోత్సవవిజ్ఞాన ప్రదర్శన లో సుమారు 35 ప్రదర్శనలు చేశారని అన్నారు. విద్యార్థులు తరగతి



గదులలో పొందినసైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మకంగాప్రాజెక్టులకు వర్తింపచేసేఆకా శాన్ని కల్పిస్తాయనిఅన్నారు.విద్యార్థులు వినూత్న ఆలోచనలు చేయడం ,విమర్శ ఆత్మకూరు ప్రదర్శన చేయడంవంటి వాటిపైసృజనాత్మకతను రేకేస్తుందనిఅన్నారు. ఇలాంటి ప్రదర్శనలు చేయడం ద్వారాప్ర జలలో మాట్లాడే, భావవ్యక్తీకరణ నైపుణ్యాలుమెరుగు పడతాయని అన్నారు.విద్యార్థులు చేసిన



ప్రాజెక్టుల నువిజయవంతంగా ప్రదర్శించడం వలన ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు. ఈ ప్రదర్శనచేయడం తో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకుప్రత్యేకంగా అభినందనలు తెలిపి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఅమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, ఉపాధ్యాయ బృందంసాయి ప్రసాద్,అశోక్ కుమార్,యాకూబ్ రెడ్డి,సంపత్ కుమార్,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

## కాటారం లో అధికారులతో సమీక్ష



కాటారం మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య:వేసవిలో నియోజక వర్గంలో. మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అధికారులు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యరాకుండా చూడాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.గురువారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూవేసవిని దృష్టిలో ఉంచుకొని కాటారం, భూపాలపల్లి డివిజన్ లలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో 30 బోర్ల నిర్మానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అవసరం ఉన్న గ్రామాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు.కాటారం సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో మినీ స్టేడియం, చిల్డ్రన్ పార్కు నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ భవనం



ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు.గ్రామాల్లో సోలార్ పవర్ ద్వారా నీటి మోటార్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.సి.ఆర్.ఆర్ ద్వారా ఉట్ల పోచమ్మ , దామర కుంట నుండి మానేరుకువెళ్ళే రోడ్డు, ఒడుపులవంచ గ్రామాల్లో నాలుగు రోడ్లునిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. ఏ.సి.డి.పి నిధుల ద్వారా నిర్మాణంలో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాటరం సబ్ డివిజన్ కేంద్రంలో మంజూరు చేసిన కూరగాయల మార్కెట్, కమ్యూనిటీ హాలు నిర్మాణాలను టెండర్లను పిలిచి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. కాటరం సబ్ డివిజన్ కు అంబులెన్సు, వైకుంఠ రథాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రం, మహదేవ్ పూర్ మండల కేంద్రాల్లో ఆర్.టి.సి బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు పంపాలని ఆదేశించారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని చెరువుల నిర్మాణం పనులు భూసేకరణ త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.ఇసుక లారీల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఇసుక లారీలు అతి వేగాన్ని నియంత్రించి విడియో కెమెరాలు,స్పీడ్ గన్స్,ప్రత్యేక చెక్ పోస్టులు ,పార్కింగ్ ఏరియాలు ఏర్పాటు చేయాలని లారీలు రోడ్డు పై ఓవర్ టేకింగ్ చేయకుండా చూడాలని తనిఖీలు చేపట్టాలని టీజీఎంఐడిసి అధికారులతో కోఆర్డినేషన్ తో ఏరోజు పర్మిషన్ ఇచ్చిన లారీలను ఆ రోజు మాత్రమే పార్కింగ్ లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రహదారి పై రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని పోలీస్ శాఖ ను ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ అయితా ప్రకాశ్ రెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరె, సబ్ కలెక్టర్ మయంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్



తాడ్వాయి మర్చి 20మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.గురువారం మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు చిరంజీవి తల్లి రాజలక్ష్మి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి దశ దిన కర్మకు ఆర్థిక సహాయంగా క్వింట బియ్యం,20000/- అక్షరాలా ఇరవై వేల రూపాయల నగదు అందించారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. చిరంజీవి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచుపటేల్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజాఫర్ ,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,మాజీ సర్పంచులు బెజ్జురి శ్రీనివాస్,మంకిడి నరసింహ స్వామి, పల్నాటి సత్యం,మాజీ ఎంపిటిసి మంకిడి నర్సయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి మధు,మంకిడి సమ్మయ్య , పోటెం లక్ష్మయ్య,ఓర్సు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మరియాపురం అభివృద్ధి భేష్

## గ్రామ అభివృద్ధినీ కొనియాడిన రాజస్థాన్ ప్రతినిధుల బృందం

గీసుగొండ మార్చి 20 మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామంగా గుర్తింపు పొందిన మరియాపురం గ్రామాన్ని రాజస్థాన్ అధికారులు, ప్రజాప్రతినిధుల బృందం సభ్యులు బుధవారం సందర్శించారు. గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త లతో సేంద్రియ ఎరువు తయారు చేయటం దాని ద్వారా గ్రామ పంచాయతీ కి ఆదాయం రావటం,పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ,కరోనా సమయంలో గ్రామస్తులందరు వాక్సిన్ వేసుకోవటం, ఆసుపత్రిలోనే ప్రసవాలు జరుగటం, దోమల రహిత గ్రామంగా గుర్తింపు పొందడం వంటి కార్యక్రమాలతో జాతీయ స్థాయిలో ఆరోగ్యవంతమైన గ్రామంగా మరియపురం గుర్తింపు పొందిందని గ్రామ పారిశుధ్య, త్రాగు నీటి నిర్వహణ కమిటీ అధ్యక్షులు తిరుమల రెడ్డి దిలీప్ రెడ్డి వివరించారు. గ్రామానికీ తాజా మాజీ సర్పంచ్ అల్లం బాలి రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ,రాష్ట్ర,జాతీయ స్థాయి పలు అవార్డులు వచ్చాయని ఎంపిడిఓ వి.కృష్ణవేణీ తెలిపారు.గ్రామంలో పలు వీధుల్లో పర్యటించి పల్లే ప్రకృతి వనం, కిచెన్ గార్డెన్, బోర్ రీచార్జ్ పిట్,మ్యాజిక్ సోక్ పిట్ ను పరిశీలించి గ్రామాభివృద్ధి బాగుందని అభినందించారు.ఈ సందర్శనకు వచ్చిన బృందాలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సర్పంచ్ రమన్ దీప్ కౌర్ జన్మదినం సందర్భంగా మరియపురం గ్రామస్థులు ఆమెతో కేక్ కట్ చెపిహొచారు.ఈ



కార్యక్రమములోటీజీ ఐ అర్ డి సిడిపిఎ అనిల్ కుమార్, వరంగల్ జిల్లా పంచాయితి అధికారి కటకం కల్పన, అసోషియట్ ప్రొపేసర్ యస్ ఐ అర్డి రాజస్థాన్ మురళీ లాల్ శర్మ,స్టేట్ క్వాలిటీ అధికారిపునీత్ మొరియా,డి ఆర్డీవో కౌసల్యాదేవి, డిపివో కటకం కల్పన,ఎంపిడిఓ వి.కృష్ణవేణీ, ఎంపీవో అడేపు ప్రభాకర్, ట్రైనింగ్ మేనేజర్లు కూసం రాజమౌలి, ఫ్యాకల్టీ కర్నాకర్, ఎపివో చంద్రకాంత్,యన్ ఐ అర్డి శేఖర్,పంచాయితి కార్యదర్శి సరిత,సుజాత,మెడికల్ అధికారులు కిరణ్,అంగన్ వాడి సూపర్ వైజర్ స్వప్న, జిల్లా పరిషత్ సభ్యులు,సర్పంచ్ లు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం



## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండ మార్చి 20:నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే



దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఎవరు ఆందోళన చౌద కూడదని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామనంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ నర్సంపేట కోర్ట్ ఏజీపీ బండి శివకుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయికృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి చల్ల పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,రామారపు రాము,ఉడుగుల అశోక్, కర్ర చెన్న రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీధర్, చంద్రు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# నేటి నుంచి పది పరీక్షలు

### -అన్ని ఏర్పాట్లు పూర్తి

### -9 గంటల వరకు విద్యార్థులు

### ఎగ్జామ్ సెంటర్ వద్ద ఉండాలి

### -ఎంఈఓ మేనక

మంగపేట, మార్చి 20, సూర్య(మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి పది పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ములుగు జిల్లా మంగపేట మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నట్టు ఎంఈఓ మేనక అన్నారు. నేటి నుంచి ఉదయం 9.30 నుంచి 12.30 వరకు పరీక్షలు జరగనున్నట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష సెంటర్ కి 9 గంటల వరకు విద్యార్థులు హాజరు కావాలని అన్నారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ కమలాపూర్ నందు 150 మంది విద్యార్థులు, తొమ్మిది మంది ఇన్విజిలేటర్లు, సిఎస్ , డీఈవో, జడ్.పి.హెచ్.ఎస్ మంగపేట సెంటర్ నందు 131 మంది విద్యార్థులు 9 మంది ఇన్విజిలేటర్లు ఒక సిఎస్ ఒక డిఓ, జెడ్పిహెచ్ఎస్ రాజపేటలో 99 మంది విద్యార్థులకు, ఏడుగురు ఇన్విజిలేటర్లు ఒక సిఎస్ మరియు ఒక డి ఓ ఉండనున్నట్టు తెలిపారు. అదేవిధంగా పరీక్షలు జరుగు సమయం నందు పరీక్ష హాలుకు కిలోమీటర్ దూరం వరకు అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని అన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి గండ్ర సత్యనారాయణ

### రావు చిత్రపటాలకు పాలాభిషేకం

### మండల కాంగ్రెస్ పార్టీ తరుపున

### సంబరాలు నిర్వహించి హర్షం వ్యక్తం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య : భారతదేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు అట్టడుగు ప్రజల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు.రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగనన చేస్తానని హామీ ఇచ్చి దేశంలో అధికారం రానప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు అధికారాన్ని ఇచ్చారని తెలంగాణ రాష్ట్రంలో కులగణన ప్రారంభించి దేశంలోనే ఆదర్శమైన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ముందు ఉంచాలని ఇచ్చిన మాటకు కట్టుబడి,బీసీ రిజర్వేషన్ 21





శాతం నుండి 42 పెంచటం.మరియు ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ లో తీర్మానం చేసిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కు మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలుపుతూ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బానసంచా కాల్చి సంబరాలు నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత గత ప్రభుత్వం చెయ్యలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అన్ని హామీలను నెరవేర్చుతూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు.ఇది బడుగు బలహీనవర్గాల పేదల ప్రభుత్వం అని నిరూపితమైంది. అదేవిధంగా ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పథకాన్ని చివర ప్రజలకు అందే వరకు అందరూ కృషి చేయాలని రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి దళితులకు అండగా ఉంటుందని మరోసారి రుజువైందని తెలిపారు.అప్పట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను రాజ్యాంగ సృష్టికర్తగా ఎన్నుకున్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు.అదేవిధంగా ఇప్పుడున్న దళితుడు మల్లికార్జున్ ఖర్గే ను ఏఐసీసీ అధ్యక్షున్ని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల కొన్ని పథకాలు ఆలస్యం అయినా ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని ఇచ్చిన మాటకి కట్టుబడి ఉండేదే కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్ తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి.యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్.వివర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడేపు సంపత్ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య.ప్రధాన కార్యదర్శులు దాసారపు సదానందం.బండి రవీందర్.మోతే రాజమౌళి.జిల్లా నాయకులు కత్తి సంపత్.తోట గట్టయ్య.దోంతుల శ్రీనివాస్. టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి.మండల నాయకులు సంగీ రవి, పోలాల సరోత్తం రెడ్డి కోయల చిరంజీవి. వంగ నరేష్ కోరే చందు. పోలు దాసరి రాజేశం,నామని రాజేందర్ తిప్పనవేణ బాలయ్య,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కుమ్మరి రమాదేవి.గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు.పంజాల రవి.గజ్జి రమేష్.యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనల యశ్వంత్.యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్. నాయకులు పెసర విగ్నేష్ గౌడ్ కొడగాని అనిల్, దాసరి కుమార్, అంబాల ఆనందం మారపెల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ పోరాటానికి అంతిమ విజయం దక్కింది

**ఎస్సీ వర్గీకరణ చట్టం మందకృష్ణ మాదిగ శ్రమఫలం, అమరుల త్యాగ ఫలం**

**ఉద్యమ అమరుల త్యాగాల సాక్షి గా ఎస్సీ వర్గీకరణ సాధించాం**

**ఎం ఆర్ పి ఎస్ , ఎమ్మెస్ పి ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ**

టేకుమట్ల మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేసిన సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ ఏ బి సి వర్గీకరణ చట్టం అమలు అయిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ అన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు తెలంగాణ అసెంబ్లీ లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం అంటే ముప్పై సంవత్సరాల కాలంగా ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ శ్రమ ఫలితం మాదిగ అమరుల త్యాగ ఫలితమేనని, ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి జిల్లా నాయకులు రాం రామచందర్ మాదిగ, మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ అన్నారు. వారి ఆధ్వర్యంలో టేకుమట్ల అంబేద్కర్ సెంటర్ లోమంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలభిషేకం చేసి, వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదం పొందిన సందర్భంగా స్వీట్లు పంచుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం గౌ శ్రీ మందకృష్ణ మాదిగ గారు ముప్పై ఏండ్లుగా అనేక పోరాటాలు అడ్డంకులు, నిర్బంధాలు నిందలు అరెస్టులు,జైళ్ళు చివరకు ఉద్యమం లో ప్రాణత్యాగాలు కూడా జరిగి చివరకు లక్ష్యాన్ని సాధించడం జరిగిందని మాధురి రిజర్వేషన్ పోరాట సమితి , ఎమ్మెస్ పి అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో మాదిగ అమరుల త్యాగ ఫలం గా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం అమరుల కుటుంబాలను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సంగి రవి, ఎం ఎస్ పి జిల్లా



నాయకులు కన్నూరి సారయ్య అక్కల రాజయ్య అంబేద్కర్ యువజన సంఘౌ మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య ఽఖ్క ఖి మండల గౌరవ అధ్యక్షులు మచ్చ సారయ్య టౌన్ అధ్యక్షులు మచ్చ సరోత్తం మాదిగ ఽఖి క మండల ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య మాదిగ, అక్కల భద్రయ్య బోయిని కిష్టయ్య పాల శంకర్ మాదిగ బోయిని శ్రీకాంత్ రజినీకర్ మారేపెల్లి రాజకొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం లో అవినీతినీ అరికట్టండి

**యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్**



మల్హార్, మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్రావు మండల కేంద్రమైన తాడిచెర్ల మండల తహిసిల్దార్ కార్యాలయం లో అటెండర్ నుంచి మొదలుకొని డిప్యూటీ తహసీల్దార్ వరకు అన్ని రకాల సర్టిఫికెట్లను ఇవ్వడానికి వందల రూపాయల నుండి వేల రూపాయలు లంచం తీసుకుంటూ అవినీతికి పాల్పడుతు కార్యాలయానికి వచ్చే ప్రజల రక్తం తాగుతున్నారని యూవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగే అవినీతి పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి అరికట్టాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలు కుల,జనన, సర్టిఫికేట్ ల కోసం వస్తె జలగలలాగా రక్తం పిల్చుతూన్నారని దానిని భారత ఐక్య యువజన సమాఖ్య యూటిఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. అట్లాగే రైతులకు కావలసిన పహణి పత్రికల కు కనీసం రూ 500 రైతులు ఇవ్వకుండా ఉంటే రోజుల తరబడి మండల కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నట్లు ఆరోపించారు. దీనిని పై అధికారులు కన్నేసి అవినీతి నీ అరికట్టాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేకపోతే మండల తహీశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ నేతల పాలాభిషేకం



కాటారం, మార్చి 20, మేజర్ సూర్య న్యూస్: అసెంబ్లీలో రాజీవ్ యువ వికాసం, బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదించిన సందర్భంగా కాటారంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు గురువారం కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్ లో పెద్దపీట వేశారని ప్రభాకర్ రెడ్డి అన్నారు. చారిత్రాత్మకమైన బిల్లులను ప్రవేశపెట్టి తెలంగాణ అసెంబ్లీ ఘనతను సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి, ఓబీసీ మండల అధ్యక్షులు కొట్టే ప్రభాకర్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క ఉమాశంకర్, ఓం సింగ్, దోమల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీపీ లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



గణపురం రూరల్ మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య:మండలంలోని చెల్పూర్ కేటీపీపీ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా గురువారం అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి కెటిపిపి మాదిగ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో పాలాభిషేకం చేశారు .ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల డివిజనల్ ఇంజనీర్ నందిపాటి భాస్కర్, సీనియర్ కెమిస్ట్ మోతె తిరుపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. అంజయ్య , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రెనుకుంట్ల కిషన్, , జెరిపోతుల నర్సయ్య, మారెపల్లి రాజు, కెమిస్ట్ నాగయ్య, ఓం ఎం , ఆర్టిజన్ కార్మికులు చిలువేరు మల్లయ్య, కొడెపాక రత్నాకర్, మోరె రవి, జెల్ల నాగేందర్, బొమ్మకంటి రాజేందర్, బీరెల్లి రాజు, దామోదర్, తిరుపతి, శంకర్, ప్రశాంత్, సంపత్ భద్రయ్య, రమేష్,రాజేందర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల సత్వర పరిష్కారానికి విద్యుత్ శాఖ సిద్ధం



**సొంత మరమ్మతుతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు**

**విద్యుత్ శాఖ టెక్నికల్ డిఈ వెంకటేశ్వర్లు**

గోవిందరావుపేట, మార్చి 20 (మేజర్ న్యూస్ సూర్య): పంట పొలాలకు విద్యుత్ సరఫరాల అంతరాయంపై వేగవంతంగా స్పందించి సత్వర చర్యలు చేపట్టేందుకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉందని విద్యుత్ శాఖ భూపాలపల్లి టెక్నికల్ డిఈ వెంకటేశ్వర్లు అన్నారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని రంగాపురం ట్రాన్స్ఫార్మర్ పరిధిలో విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పసర ఏఈ దేవ్ సింగ్ లైన్ ఇన్స్పెక్టర్ సమ్మిరెడ్డి, లైన్మెన్ వేణు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు రైతులు సొంత పరిజ్ఞానంతో మరమ్మత్తులు చేసుకోవద్దని, ఇటువంటి చర్యల వల్ల ప్రాణాపాయం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్క రైతు తమ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సమస్యల పరిష్కారానికి తమ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లైన్మెన్ రంజిత్, నవీన్, రైతులు తలచిన గోపి తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ సరఫరా లో కలుగుతున్న సమస్యలపై ఈ సందర్భంగా అధికారులు రైతులతో చర్చించారు

## సీఎం రేవంత్ రెడ్డి, సింగపురం ఇందిర ఫ్లెక్సీకి పాలాభిషేకం

స్టేషన్ ఘనపూర్, మార్చి20,మేజర్ న్యూస్(సూర్య):స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో మౌనిక మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం అవకాశం కల్పించడం చారిత్రాత్మకమని అన్నారు.ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి మౌనిక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు నారగొని పద్మ,మహిళలు పాల్గోన్నారు.



# మహిళా సాధికారత కు ప్రభుత్వం కృషి

**మంత్రి కొండా సురేఖ**

**దేశాయి పేట లో ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను ప్రారంభించిన మంత్రి**

**9462 స్వయం సహాయక బృందాలకు 20 కోట్ల 84 లక్షల 73 వేల బ్యాంక్ లింకేజీ చెక్ అందజేత**

**వరంగల్ ఖిలా వరంగల్ మండలాల సంబంధిత ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



వరంగల్ టౌన్ మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య: మహిళా సాధికారత కు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధి దేశాయి పేటలో దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోభివృద్ధికి అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. మహిళలు స్వ శక్తిగా ఎదగాలని మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెంచవచ్చునని పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో మహిళలకు 40 శాతం కేటాయింపులు చేశారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. మహిళలకు ఇప్పటికే ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ లలోపు ఉచిత విద్యుత్ రూ.500 లకే సిలెండర్ అందించడం తో పాటు ఆర్టీసీ బస్సుల నిర్వహణను సోలార్ యూనిట్ ల కేటాయింపు మహిళా సంఘాలకే అప్పగించడం జరిగిందని దేశం లోనే తొలిసారిగా కుల గణన ను శాస్త్రీయ బద్దంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయడం గొప్ప విషయం అని యువతకు చేయూతను అందించడానికి 6 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు 4 లక్షల చొప్పున అందజేసి స్వయం ఉపాధికి కృషి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా శిక్షణను అందజేసి ఉపాధి అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణను అందించడానికి మగ్గం వర్క్ బ్యూటీషియన్ టైలరింగ్ కోర్సులలో పాటు నర్సింగ్ యందు శిక్షణను అందజేయడానికి మంత్రి ప్రత్యేక చొరవ చూపారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందులో మహిళ శక్తి ద్వారా క్యాంటీన్లను ఏర్పాటు చేశారని మహిళల స్వయం ఉపాధి కోసం పెట్రోల్ పంపుల నిర్వహణతో పాటు ఎంటర్ ప్రినర్లు లుగా ఎదగడానికి మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. వర్ధన్న పేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ మహిళల లు ఆర్థికం గా ఎదగడానికి ప్రభుత్వ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఇట్టి పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఉన్నతంగా ఎదుగుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అనంతరం నర్సింగ్ యందు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఖిలా వరంగల్ మండలం కు చెందిన 83 మందికి షాదీ ముబారక్ 140 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను వరంగల్ మండలం కు చెందిన 101 మందికి షాదీ ముబారక్ 163 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను మొత్తం గా రూ. 4 కోట్ల 87 లక్షల 56 వేల 492 చెక్కులను మంత్రి అందజేశారు. వరంగల్ జిల్లా కు చెందిన 9462 స్వయం సహాయక బృందాలకు 20 కోట్ల 84 లక్షల 73 వేల బ్యాంక్ లింకేజీ చెక్ ను మంత్రి స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్లు కావేటి కవిత సురేష్ జోషి, పోశాల పద్మ, భోగి సువర్ణ , అనిల్, బస్వరాజు కుమార స్వామి, బైరబోయిన ఉమ ,డి ఆర్ డి ఓ కౌసల్య ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## ఒకే దేశం ఒకే ఎన్నిక మీద వర్క్ షాప్




రఘునాథపల్లి మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య:–బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఒకే దేశం ఒకే ఎన్నిక మీద వర్క్ షాప్ నిర్వహించారు. మండల అధ్యక్షుడు పుప్పాల వేణు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ కాబట్టి ముత్యాలు, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జమిలి ఎన్నికలు నిర్వహించడం వలన పాలన స్థిరత్వం, ఆర్థిక ప్రయోజనాలు, అభివృద్ధి, పాలన సౌలభ్యం, ప్రజాధనం ఆదా నిలకడైన పాలన, మరియు ఓటింగ్ శాతం పెరుగుదల వంటివి జరుగుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రోగ్రాం మండల కోకన్వీనర్ ఉడుత రంజిత్, మంద వెంకటేష్, సీనియర్ నాయకుడు కల్పకూరి ప్రభాకర్, గాదె ఉపేందర్, గాద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## సిఎస్ఐ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



గణపురం రూరల్ మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గాంధీనగర్ సిఎస్ఐ పాఠశాల పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్, లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ప్రభాకర్ మారపెల్లి పరీక్ష సామాగ్రీ అందజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అన్నా జాన్, సిబ్బంది శివాజీ, రత్నం బాబు లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ ను మొగుళ్ళపల్లి ఎస్.ఐ.బి. అశోక్ అభినందించారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకేరు వాగులో ఇసుక లభ్యతను, గ్రౌండ్ వాటర్ ను పరిశీలించిన ప్రభుత్వ అధికారులు.





నర్సింహులపేట మార్చి 20 సూర్యా మేజర్ న్యూస్. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు ఇసుక లభ్యతను, గ్రౌండ్ వాటర్ ను పరిశీలించిన ప్రభుత్వ అధికారులు. గురువారం మండలంలోని ఆకేరు వాగు పరివాహక గ్రామాలైన కొమ్ములవంచ, జయపురం, కౌసల్యదేవుపల్లి, రామన్నగూడెం, బొడ్డి తండా ఆకేరు వాగు లో ఇసుక నిలువలు, గ్రౌండ్ వాటర్ ను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నూతన ఇసుక పాలసీల్లో భాగంగా కొత్త ఇంటిని నిర్మించుకునే వారికి ఇసుక సరఫరాపై ఆకేరు వాగులో ఇసుక నిలువలు, గ్రౌండ్ వాటర్ ఎంత మేరకు ఉన్నాయో నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, మైనింగ్ ఏడి వెంకటరమణ,గ్రౌండ్ వాటర్ ఎడి సురేష్, ఇరిగేషన్ డి ఈ రాజ్ కుమార్,ఆర్ ఐ అఖిల్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం. మండల కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్.



నర్సింహులపేట, మార్చి 20 సూర్య మేజర్ న్యూస్. నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం, మండల కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని గొప్ప ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 6వేల కోట్లు కేటాయించబడిందని, ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గురువారం మండల కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ తెలియజేశారు. ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం ప్రతి లబ్ధిదారుకు రూ. 3 లక్షల వరకు ఆర్థిక సాయం అందించబడుతుంది. కేటగిరి ఒకటి, ఒక లక్ష వరకు రుణాలు, 80 శాతం రాయితితో కేటగిరి రెండు ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు 70 శాతం రాయితీతో, కేటగిరి 3 రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు 60 శాతం రాయితీతో రుణాలు అందుతాయని, దరఖాస్తు ప్రక్రియ మార్చి 17 నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయని ఆయన అన్నారు. దరఖాస్తు చివరి ఏప్రిల్ 5 వరకు ఉంటుందని తెలిపారు. ఎంపిక ప్రక్రియ ఏప్రిల్ 6 నుండి మే 31, వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. ఎంపిక చేయబడిన వారికి జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయబడునున్నారు ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని యువతి, యువకులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం







## విద్యార్థులకు మెరుగైన భోజన సదుపాయం,, ప్రతి ప్రభుత్వ పాఠశాలకు భోజన సామాగ్రి అందిస్తాం , పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,,

పెద్దవంగర, మార్చి 20, (సూర్య న్యూస్)ప్రతి ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్న భోజన వంట సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని వంట సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని మొత్తం 557 ప్రభుత్వ పాఠశాలలకు 75 లక్షలు విలువైన వంట సామాగ్రిని అందజేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని అందించడం ఎంతో గర్వకారణమని, ప్రభుత్వం అనునిత్యం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసమే పథకాలను అమలు చేస్తుందని, ప్రతి కుటుంబానికి ఏదో ఒక రకమైన పథకం చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ముత్యాల పూర్ణచందర్, గోపాల్ నాయక్, నాయకులు దాసరి శ్రీనివాస్, చిలుక దేవేంద్ర, వల్లపు లావణ్య, స్వాతి, గద్దల ఉప్పలయ్య, అధికారులు విద్యార్థుల పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుంది





## - బీసీల రిజర్వేషన్ లను 42 శాతానికి పెంచడం హర్షనీయం - బీసీ రిజర్వేషన్ల పెంపుకై కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ లను కలిసి శాలువాతో సత్కరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్

కమలాపూర్ మార్చ్ 20 మేజర్ న్యూస్ సూర్య :- ఏక కాలంలో ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్ బిల్లులను శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షించదగ్గ విషయమని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అన్నారు. గురువారం హైదరాబాదులో బిల్లుల ఆమోదం కోసం కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ లను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు, ఎస్సీలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్ లను 42 శాతానికి పెంచి దేశ చరిత్రలో నిలిచిపోయేలా తనకంటూ ఒక పేజీ నీ సీఎం రేవంత్ రెడ్డి లిఖించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని కొనియాడారు. గత ప్రభుత్వం ఎస్సీలను చిన్నచూపు చూశారని గుర్తు చేశారు. వచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ లలో 42 శాతం రిజర్వేషన్ లతోనే ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం

### 56 శాతం ఉన్న బీసీలకు 3.6 శాతం

### బడ్జెటా? ఇదెక్కడి సామాజిక న్యాయం...!

### బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హసన్పర్తి, మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య).రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 3,04,965 కోట్ల మొత్తం బడ్జెట్లో 56 శాతం పైగా ఉన్న బీసీలకు కేవలం ముష్టి వేసినట్లు 3.6 శాతం రూ. 11,405 కోట్లు కేటాయించి బీసీలలో అవమానపరిచారని ఆయన మండిపడ్డారు. బీసీలకు కేటాయించిన ఈ బడ్జెట్ బీసీలకు ఏ విధంగా, ఏ మేరకు, ఏ మూలకు సరిపోతాయా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు చెప్పాలని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింప చేసిన మీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ఎందుకింత వివక్షత చూపుతున్నారని ప్రశ్నించారు. బడ్జెట్లో బీసీలకు ఇంత తక్కువ నిధులు కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని, ఇది వివక్షత కాదా అని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ప్రతి సంవత్సరం బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. బడ్జెట్ ను సవరించైనా సరే రాష్ట్ర జనాభాలో 56% బీసీలకు అదే నిష్పత్తి ప్రకారం బడ్జెట్ పెంచాలని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.

## నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ వరంగల్ (నిట్ ) డైరెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ నూతన సీపీ



వరంగల్ మార్చ్ 20 : మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ కాజీపేట లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ వరంగల్ (ఎన్.ఐ.టి. డబ్ల్యూ) డైరెక్టర్ బైద్యధర్ సుబుధి ని నిట్ కళాశాల లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం దేశ, విదేశాల నుండి విద్యను అభ్యసించేందుకు ఇక్కడికి వచ్చే విద్యార్థుల కోసం కల్పిస్తున్న మౌలిక సదుపాయల కల్పన, అలాగే ర్యాగింగ్ నియంత్రణకై కళాశాల పరంగా తీసుకుంటున్న ముందస్తూ చర్యలతో పాటు పోలీస్ పరంగా అందిస్తున్న సహకారంపై కూడా డైరెక్టర్ ని పోలీస్ కమిషనర్ అడిగి తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, కాజిపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్.ఐ లవణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఏడాది క్రితం కంకర పోశారు.. రోడ్డు వేయడం మరిచారు





### కౌకొండ గ్రామానికి వెళ్లరాకుండా కంకర తేలి అసంతృప్తిగా మారిన రోడ్డు..

### ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్న గ్రామస్తులు..

### అధికారుల అలసత్వమా నిర్లక్ష్యమా..

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా..

### ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిస్టిక్ రెవెన్యూ అధికారికి వినతి పత్రం



నడి కూడ మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం కౌకొండ గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు గత ఏడాది ఫిబ్రవరి నెలలో రోడ్డు మరమ్మత్తుల పనుల కోసం కంకర పోసి రోడ్డు వేయడం మర్చిపోయారు. ఏడాదిగా గడుస్తున్న రోడ్డు వేయకపోవడంతో రాకపోకలకు చాలా ఇబ్బందులు అవుతున్నాయని కంకర వలన రోడ్డుపై వాహనదారులు వెళ్తుంటే చాలా ప్రమాదాలు జరిగి ఆస్పత్రుల పాలు అవుతున్నారని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు అధికారులపై కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ధర్మసమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలంటూ డిస్టిక్ రెవెన్యూ అధికారి గణేష్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్ మాట్లాడుతూఅంబాల పరకాల రహదారి నుండి కౌకొండ గ్రామానికి వచ్చే మూడు కిలోమీటర్ల రోడ్డుని గత సంవత్సరం ఫిబ్రవరిలో ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. దానివల్ల ప్రజల ప్రయాణం చాలా ఇబ్బందికరంగా మారి రోడ్డు కంకర తేలి ప్రజలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. చాలా వరకి వాహనాలు యాక్సిడెంట్ అయి గాయాల బారిన పడ్డారు. అలాగే దుమ్ము దూళి లేసి ఇండ్లలోకి రావడం ద్వారా అనేక రకాల రోగాలకు గురవుతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు .ఇంత పెద్ద సమస్యకి కారకులైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు పనిని త్వరగా పూర్తి చేయించాలని డిఆర్ఓ కి వినతి పత్రం ఇచ్చామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, జిల్లా కన్వీనర్ మైదం రవి, ప్రధాన కార్యదర్శి బరిగెల బాబు, జిల్లా నాయకులు ఎర్ర ప్రసాద్, ఎల్ల స్వామి, పూరెల్ల విష్ణు, కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగే దొంగా... దొంగా..... అన్న చందంగా కేటీఆర్, హరీష్ రావుల విమర్శలు




తెలంగాణ రాష్ట్ర నూనె మరియు విత్తనం ఉత్పత్తుల సంస్థల చైర్మన్ జంగా రాఘవ రెడ్డి

కాజీపేట మార్చి 20 : మేజర్ న్యూస్ (సూర్య) గత పది సంవత్సరాల బిఆర్ఎస్ కేసీఆర్ పరిపాలనలో రైతులకు పంట నష్టపరిహారం కానీ, దాన్యం కోనుగోలు కేంద్రాలు, అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన దానిపై నేడు మోసలి కన్నీరు కారుస్తున్న కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీష్ రావులు నాడు స్పందించారా..? అని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి విమర్శించారు. ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తన కార్యాలయంలో మీడియతో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకుండా పోలీసులపై ఒత్తిడి తెచ్చిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ ది కాదా..? ఎందరు ఆత్మహత్యలు చేసుకున్నారో కూడా రికార్డు కూడా లేకుండా చేసిన పాపం బి.ఆర్.ఎస్ ది కాదా.? అని స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ప్రశ్నించారు. కనీసం పంట నష్టపరిహారం ఇచ్చిన ఘటనలు మీ బి.ఆర్.ఎస్ పాలనలో ఉన్నాయా అని ఒకసారి చూసుకోవాలని హితవు పలికారు. రైతులపై మోసలి కన్నీరు కారుస్తున్న మీ డ్రామాలను రైతులు అర్థం చేసుకున్నారు కనుకనే పార్లమెంట్ ఎన్నికల్లో మీకు గుండు సున్నా ఇచ్చిన సంగతి మరవవద్దని జంగా రాఘవ రెడ్డి ఎద్దేవా చేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల ప్రాజెక్ట్ కింద పంటలు చేతికందేవరకు సాగునీటి ని అందించేందుకు, ఇపుడు వేసిన పంటలను నష్టపోకుండా ఎన్ని ఇబ్బందులు ఉన్న దేవాదుల నీళ్లు అందించేందుకు రాష్ట్ర సాగునీటి శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చేసి దేవన్న పేట పంప్ హౌస్ లో ఉన్న 800 క్యూసెక్కుల నీటిని సరఫర చేసే పంప్ ను స్విచ్ ఆన్ చేస్తే బిఆర్ఎస్ నేతలకు కన్నులు మండుతున్నాయని ఓర్చోకోలేకపోతు పస లేని విమర్శలు చేస్తున్నారని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా మండి పడ్డారు. జనగామ, స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి నియోజకవర్గాలలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్ చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివస్ రెడ్డి చొరవ చేస్తే రైతుల్లో ప్రభుత్వం కు మంచి పేరు వస్తుంటే అక్కసుతో నీతి మాలిన విమర్శలు కేటీఆర్ హరీష్ రావు చేస్తున్నారని. రైతు ప్రభుత్వం అయిన ఇందిరమ్మ రాజ్యం పై మాట్లాడే నైతిక అర్హత కెటిఆర్, హరిష్ రావులకు లేదని జంగ రాఘవ రెడ్డి పెర్కొన్నారు.

### ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని కలిసిన పీఆర్టీయు కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్.. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని సన్మానించిన గోపాల శ్రీధర్..



కేసముద్రం,మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని గురువారం నెక్కొండలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు, సూరం సుజాత ఉపాధ్యక్షులు గోపాల్, నెల్లికుదురు మాజీ అధ్యక్ష, కార్యదర్శులు సొంటిరెడ్డి యుగేందర్ రెడ్డి, మాసిరెడ్డి రమేష్ రెడ్డి, గొట్టిముక్కుల పవన్, గట్టు కోటేశ్వర్, జెల్ల రాజు, మాసిరెడ్డి కపిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో బ్రాహ్మణపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్



గూడూరు మార్చి 20 మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సహకారంతో గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం రోజు సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూబ్రాహ్మణపల్లి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, ఎమ్మెల్యే మురళీనాయక్ గ్రామ అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందుతాయని, ప్రతీ పేదవాడి కలల కాంగ్రెస్ పార్టీతోనే నెరవేరుతాయని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఇదే సమయంలో పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తలను కాంగ్రెస్ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతం కోసం మరింతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ అఖిల్, గ్రామ కార్యదర్శి రమేష్, నాయకులు బొల్లి సారయ్య, బాలు, దరావత్ కీర్య, మాజీ వార్డు నంబర్ దరావత్ దేవేందర్, దరావత్ వీరన్న, భూపతి శ్రీను, మేరుగు మధు, దరావత్ రమేష్, డీ దేవేందర్, దొణికెల కుమారస్వామి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఈటల జన్మదిన వేడుకలు





### - ఈటల నివాసం లో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న బీజేపీ శ్రేణులు
### - ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ

కమలాపూర్ మార్చ్ 20 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమలాపూర్ లోని ఈటల రాజేందర్ నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఈటల రాజేందర్ అనేక ఉద్యమాలు నిర్వహించారని జైలు పాలు అయినా అనేకమంది విద్యార్థులను తన సొంత ఖర్చులతో జైలు నుండి విడిపించారని గుర్తు చేశారు. అప్పటి ఆంధ్ర పాలకులు ఎన్ని బెదిరింపులకు గురిచేసిన ఉద్యమమే ఊపిరిగా పనిచేశారని కొనియాడారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల దిక్సూచిగా ఈటెల నిలుస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వలిగే సాంబరావు, మాజీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్,బండి కోటేశ్వర్, గుర్రం సురేష్, బైరి రాజేష్, ముత్యాల అనిల్, మౌటం బాబు, సుభాష్, మంద అశోక్, మౌటం అశోక్, చెరిపల్లి రాజు, వెంగళ సాయి, ధర్మల ప్రతాప్, మార్గం చైతన్య, శనిగరపు సంపత్, ఓస్కుల రత్నం, తోట జయశంకర్, వరికోలు రాజేందర్, కొండమీది బిక్షపతి, మహేందర్, కాటమల్ల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**రక్తదానం చేసిన ఈటల అభిమాని**

మండల మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఇనుగాల రత్నాకర్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా ప్రతి ఏడాది రక్తదానం చేస్తుంటామని నిరుపేదల గురించి ఎప్పుడూ ఆలోచించే గొప్ప వ్యక్తిగా ఈటల అని ఆయన కోసం పేదల రక్త దానం చేస్తూ పేదలకు ఉచితంగా బ్లడ్ బ్యాంక్ నుండి రక్తం ఇప్పించడం



జరుగుతుందన్నారు.

**ఈటల మళ్ళీ నియోజకవర్గానికి రావాలి**

ప్రభుత్వ ఆసుపత్రిలో ఈదెల జన్మదిన సందర్భంగా బిజెపి శ్రేణులు పండ్లు పంపిణీ చేస్తుండగా ఉప్పలపల్లి గ్రామానికి చెందిన సరస్వతి అనే మహిళ వచ్చి నా దేవుడు ఈటల రాజేందర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ కంటతడి పెట్టుకుంది. ఆ దేవుని ఫోటో చూడక ఎన్నో రోజులు అవుతుందని టీవీలలో అయినా కనిపిస్తారని రోజు టీవీ చూస్తున్నానని ఆవేదన చెందింది. ఆపదలో ఉన్న నన్ను ఆయన వాహనంలో ఎక్కించుకొని నా సమస్యకు పరిష్కారం చూపారని అన్నారు. ఉప్పులపల్లి మాజీ సర్పంచ్ తనను ఎంతో ఇబ్బందికి గురి చేశారని అయిన తట్టుకుని ఈటల రాజేందర్ కోసం నిలపడ్డాను అన్నారు. ఈటల రాజేందర్ లేక కమలాపూర్ మండలం చిన్నబోయిందని అన్నారు. మళ్ళీ హుజురాబాద్ నియోజకవర్గానికి ఈటల రాజేందర్ రావాలని వేములవాడ రాజన్న ను మొక్కుతున్నట్లు తెలిపారు. ఈటల రాజేందర్ పై ఆ మహిళకు ఉన్న ప్రేమ ను చూసి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులు అవాక్కయ్యారు.

## గోదావరి జలాలను కొత్తగూడ, గంగారం ప్రాంతాలకు సాగు,తాగునీరు అందించాలి.

### కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతి పత్రం అందచేత

కొత్తగూడ మార్చి 20 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కకు గోదావరి జలాలను కొత్తగూడ,గంగారం ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించి కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ,మంత్రివర్యులు సీతక్క వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ గంగారం మండల ప్రజలకు ఎక్కువ శాతం వర్షాధారమైన పంటలే తప్ప మరే అవకాశం లేకుండా పోతుంది అందుకు గోదావరి జలాలను గొలుసుకట్టు చెరువుల ద్వారా తాగు,సాగునీరు అందిస్తే రెండు పంటలు వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని వారు అన్నారు. అదేవిధంగా వేసవికాలంలో పంటలు, ఇండ్లు, అడవులు అగ్నికి ఆహుతి అవుతూ అనేక నష్టాలని ఇప్పటికే చవిచూసిన ఘటనలు ఉన్నాయి, ఆ క్రమంలో నర్సంపేట నుండి గాని మహబూబాబాద్ నుండి గాని ఫైర్ ఇంజన్ వచ్చేసరికి పాక్షికంగా ధ్వంసం



అయినటువంటి పరిస్థితి ఉంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని మంత్రివర్యులు వెంటనే కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధికై ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలనివారుఅన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు యాదగిరి యుగంధర్, దేవులపల్లి మంగన్న, మద్దెల వెంకటేష్, విజయ, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

### -కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దైద వెంకన్న



దంతాలపల్లి,మార్చి 20 (సూర్య న్యూస్ ): బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని రామవరం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దైద వెంకన్న అన్నారు.గురువారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న పథకాలు సున్నా, దిక్కు తోచని స్థితిలో గ్రామ లబ్ధిదారులు, పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో అటకెక్కిన సంక్షేమ పథకాలు,జాబితా సిద్ధం చేసిన కొర్రిలే అంటూ అర్థంలేని అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రైతుబంధు,రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు అన్ని సంక్షేమ పథకాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చేశారన్నారు.గతంలో ప్రభుత్వం తరపున ఇల్లు మంజురై లబ్దిపోందిన వారు ఒకరు,5 సంవత్సరాల క్రితం బ్యాంకులో రుణం తీసుకుని ఇప్పటికీ రెన్యువల్ చేయని ఒకరు మినహా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు.ఆ ఒక్కరిద్దరి సమస్యను కూడా పరిష్కరించడానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని,ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ చొరవతో మా గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలతో గ్రామం అభివృద్ధి చెందుతుందని ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఎన్నో అక్రమాలు జరిగాయని, అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డుకునే విధంగా చేస్తున్న మీ అసత్య ప్రచారాలను ఆపాలని హెచ్చరించారు. మరోసారి పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మార్త శ్రీనివాస్,పగిడిపల్లి శ్రీను,యాట శ్రీను,గంగినేని అవిలయ్య,ఇండ్ల కృష్ణ,ఇండ్ల రాజు,బోళ్ళ వెంకన్న,పగిడిపల్లి ఆనంద్,దిడ్డి కిరణ్,తోట సతీష్,పులుగుజ్జ అచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతంతో బాధ పడుతున్న ఫోటోగ్రాఫర్...

### సహచర ఫోటో గ్రాఫర్ల ఆర్థిక చేయూత..

### రూ.25 వేల నగదు అందజేత..



కేసముద్రం, మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల ఫోటో, వీడియోగ్రఫీ సభ్యుడైన బండారు శ్రీనివాస్పక్షవాతంతో బాధపడు తుండగా విషయం తెలుసుకున్న సహచర కేసముద్రం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు దయార్ధ హృదయంతో స్పందించి గురువారం బాధితుడు శ్రీనివాస్ కు రూ. 25,500 ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా వరంగల్ చందన కలర్ ల్యాబ్ సూరిబాబు 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసో సియేషన్ అధ్యక్షులు కుర్ర నగేష్, గౌరవ అధ్యక్షులు అనుమాస కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూజరి యుగేందర్, కేసముద్రం మండల కార్యదర్శి చందు దామోదర్, కోశాధికారి బొల్లు సంపత్,జిల్లా ఉపాధ్యక్షులు ఠాకూర్ అనిల్ సింగ్, మండల ఉపాధ్యక్షులు ఎండీ రజాక్, కుర్ర రమేష్, అనుమాస రవి, చేతి సంతోష్,ఎండి రహమాన్, బండారి సంపత్, బండారి అనిల్, వనపర్తి రాము, దండు కర్ణాకర్, గొట్టం కిరణ్ ,డోలి రాజేష్,సంతోష్, శ్రీనివాస్ ప్రవీణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్యానికేతన్ హై స్కూల్లో ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం.





హసన్పర్తి, మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ నీటి దినోత్సవం( వరల్డ్ వాటర్ డే సందర్భంగా హిమానీనదాల పరిరక్షణ పురస్కరించుకొని నీటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమము జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోట శాంతారాం కర్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ.. సకల చరాచర జీవకోటికి ప్రాణాధారం నీరు,నీరు లేక జీవకోటి మనుగడలేద న్నారు. ప్రతి ప్రాణి జీవించడానికి పరిశుభ్రమైన నీరు అవసరమనీ.. 2050 సంవత్సరం వరకు 55 శాతం మందికి పరిశుభ్రమైన నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. నిత్యజీవితంలో ఇంతటి ప్రధానమైన నీటిని రాబోయే తరాలకు అందించాలంటే మనం ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అంతేకాకుండా మారుతున్న జీవనశైలి పెరుగుతున్న కాలుష్యము ఉష్ణోగ్రతలు వాతావరణంలో పెరిగి భూమి లోపల నీటిని పీల్చివేస్తున్నాయి. తద్వారా భూగర్భ జలాలు అంతరించిపోతున్నాయన్నారు. ఈ వాతావరణ కాలుష్యం వలన రాను రాను వర్షాలు కురియక నీటి ఎద్దడి తీవ్రమయ్యే పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. కాబట్టి ప్రకృతి సిద్ధమైన నీటిని వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది. మనకు పరిశుభ్రమైన నీరు దొరకడం లేదు మనము ఫిల్టర్ చేయబడిన క్యాన్లు బాటిల్ నీటిపై ఎక్కువగా ఆధారపడడం జరుగుతున్నదన్నారు. మనందరం ఈ విషయమును తీవ్రంగా తీసుకుని నీటిని చుక్కచుక్క గా పొదుపు చేసి భావితరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నీటిని ఈ రకంగా పొదుపు చేయవచ్చు. నల్లాల నుండి నీరు కారిపోకుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి ఇంట్లో అవసరాలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి. మనం కాళ్లు చేతులు కడిగిన నీళ్లను బట్టలు ఉతికిన నీళ్లను పెరటిలోని చెట్లకు మళ్ళించాలి. వాన నీటిని సంరక్షించుటకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి. మనము పళ్ళు తోముకున్నప్పుడు స్నానం చేసినప్పుడు షవర్లను వాడకుండా బకెట్లను ఉపయోగించాలి. వాన నీటిని చెరువులలోకి, కాలువలలోకి మళ్ళించాలి. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పరిశుభ్రమైన నీరు మనకు లభిస్తుంది. ఈ రకంగా మనం నీటిని సంరక్షించుకోవాలన్నారు. మన పాఠశాల గత 30 సంవత్సరములుగా పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము మార్చి 22ను ప్రపంచ జల సంరక్షణ దినంగా పాటించడం జరుగుతున్నది.ఆ విధంగా ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నాము. అనంతరము విద్యార్థుల ఉపాధ్యాయులచే త్రాగునీరు సాగునీరు జీవనానికి మారుపేరు జల సంరక్షణ ప్రకృతి రక్షణ నీటిని కాపాడుకుందాం ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. అనంతరము నీటి సంరక్షణకై అవగాహన కల్పించుటకు మరియు ప్రజలకు చైతన్యం కలిగించుటకు కరపత్రములు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ. వెంకట్, ఈ.ప్రవీణ్ అచ్యుత్ రెడ్డి, పి. వెంకటేశ్వర్లు, వై.అరుణ సిహెచ్.సంధ్య, సిహెచ్. సుచిత్ర, జి.సంధ్య, సరిత, లావణ్య, రాధాకుమారి, భవాని సబిహ మౌనిక, దేవిక, ప్రవళిక వారు పాల్గొన్నారు.

# నెలలు అయిన చెల్లించని వేతనాలు



### - మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వినతి

మరిపెడ,మార్చి 20,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం సీపర్లకు గత ఏడు నెలల నుండి జీతాలు లేవని వెంటనే మా జీతాలను చెల్లించాలని వారు మరిపెడ మున్సిపల్ కమిషనర్ ను కలిసి వేడుకున్నారు. బుధవారం మరిపెడ పురపాలక సంఘం కార్యాలయంలో ఆయనకు వినతి పత్రాన్ని అందించారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ పాఠశాలలో స్కానింజర్లు జనక అనిత, భాష్పంగు లచ్చమ్మ,గూడెల్లి మంగమ్మ, తదితరులు మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ తీర్మానం ఆమోదం మేరకు జనవరి మే, వరకు పనిచేసినట్లు తెలిపారు.మాకు మరిపెడ మున్సిపాలిటీ నుండి జీతాలు చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కానీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో మాకు ఎన్నికల డ్యూటీ లు వేసి వెట్టి చాకిరి చేయించుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఏడుగురికి మనిషికొక్కంటికి ₹5000 చొప్పున సుమారు ఒక్కొక్కరికి రూ:25వేల రూపాయలు వేతనం రావాలని వారు తెలిపారు. ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించగా మరిపెడ మున్సిపల్ కమిషనర్ ను కలవండని ఆదేశించారు. కానీ కమిషనర్ ను కలిసిన ప్రయోజనం లేదని మీకు మేము ఎంపిక చేయలేదని జీతాలు ఎలా ఇస్తామని ఎదురు ప్రశ్నిస్తున్నారని వారు విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకొని మాకు రావలసిన 7 నెలల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కి వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జినక ఎల్లమ్మ,కందుల జయమ్మ,కొమ్ము మంగమ్మ,ఆమ్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష

దంతాలపల్లి, మర్చి 20(సూర్య న్యూస్):హైదరాబాదు శంకర హాస్పిటల్ వారి సహకారంతో 23 -03- 2025,ఆదివారం నాడు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1: 00 గంట, వరకు,దంతాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ప్రగతి సంస్థ ప్రోగ్రాం మేనేజర్ గద్దల రామూర్తి తెలియజేసారు, ఈ సందర్భంగా కరపత్రం ఆవుష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి పొరలు ఉన్నటువంటి ప్రతి ఒక్క వ్యక్తి ఆధార్ కార్డు తీసుకొని రాగలరు దంతాలపల్లి మండలంలోని ఉన్నటువంటి గ్రామాల ప్రజలు ఈ యొక్క మంచి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చెప్పడం జరిగింది కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం మేనేజర్ గద్దల రామ్మూర్తి మరియు తొర్రూరు క్లస్టర్ కోఆర్డినేటర్ చెడపాక వెంకన్న ఐ కె పి, సి ఏ , సోమశేఖరు ,నెమ్మది వెంకన్న మూరగుండ్ల వెంకన్న విలేజ్ కోఆర్డినేటర్ , శ్యామల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు..



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ







శాయంపేట, మార్చి 20, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దకోటపాక ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు గురువారం ఉపాధ్యాయులై పాఠశాలను నిర్వహించారు. అనంతరం ఐదో తరగతి విద్యార్థులకు వీడు కుల కార్యక్రమాన్ని చేశారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేసిన లక్ష్మీనారాయణ పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జి బిక్షపతి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, పెద్ద కోడెపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సారయ్య, ఉపాధ్యాయులు కుమారస్వామి, శివకుమార్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగూడ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పొన్నం ప్రభాకర్, సీతక్క, చిత్రపటాలకు పాలాభిషేకం.






కొత్త గూడ, మార్చి 20, (మేజర్ న్యూస్ (సూర్య) అసెంబ్లీలో రాజీవ్ యువ వికాసం, బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదించిన సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు.గురువారం రోజున కొత్త గూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రిసీతక్క,చిత్రపటాలకుపాలాభిషేకంనిర్వహించారు. పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్ లో పెద్దపీట వేశారని సారయ్య అన్నారు. చారిత్రాత్మకమైన బిల్లులను ప్రవేశపెట్టి తెలంగాణ అసెంబ్లీ ఘనతను సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల వర్గీకరణ న్యాయ పోరాటంలో ఎమ్మార్పీఎస్ కు సబ్బండ వర్గాల అండ






## మాదిగ అమరవీరుల ప్రాణ త్యాగ మే ఎస్సి వర్గీకరణ చట్టం బిల్లు


## ఎం ఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ

గంగారం, మార్చి 20 (మేజర్ న్యూస్ (సూర్య )గంగారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతిని సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ పోరాట ఫలితమే ఎస్సి ఎ బి సి వర్గీకరణ చట్టం బిల్లు అమల్లోకి వచ్చినందున మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అదేవిధంగా

డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానకి మరియు ఎస్సి వర్గీకరణ పోరాటంలో అమరత్వం పొందిన మాదిగ అమరవీరులకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గంగారం మండల ఇంఛార్జి మహబూబాబాద్ జిల్లా ఎంఎస్పి ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో

30సం.రల పోరాట విజయం వెనుక సబ్బండ వర్గాల ప్రజలు మరియు ఉద్యోగులు వేపారవేత్తలు కుల సంఘాలు భారతదేశంలో ఉండబడిన అన్ని పార్టీల మద్దతు సహాయ సహకారాలు అందించి మాదిగలు చేసే ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైనదని ఈ పోరాటంలో మేము సైతం అని ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఎమ్మార్పీఎస్ ఉద్యమాభి వందనాలు తెలిపి కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా దేశంలో ఉండబడిన పాత్రికేయ మిత్రులుకూడా తమ వంతు మద్దతుగా గ్రామ మండల స్థాయి దేశస్థాయిలో ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలు ప్రభుత్వాలకు ప్రతిపక్షాలకు తెలియుటకు వార్తలు రాసి సహకరించిన ప్రతి పత్రిక మిత్రునికి ఎమ్మార్పీఎస్ ఉద్యమ అభివందనాలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సబ్బండ వర్గాల కోసం ఏ కార్యచరణ తీసుకున్న మా వంతు సహకారం మీకు ఎప్పటికైనా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుర్కా యాదగిరి మాట్లాడుతూ మాదిగ అమరవీరుల ప్రాణత్యాగం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీల వర్గీకరణ చట్టం అని ఆయన అన్నారు ఉద్యమ నేపథ్యంలో ఎంతో మంది కుట్రలు చేసిన మందకృష్ణ మాదిగ ఆ కుట్రలను భగ్నం చేసి మాదిగ మాదిగ ఉప కులాల కోసం మే కాకుండా ఆదివాసి గిరిజనుల కోసం అణగారిన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి మహనీయుడు అంబేడ్కర్ చెప్పిన నినాదం బోధించు సమీకరించు పోరాడు అనే నినాదాన్ని ప్రతిష్టంగా తన మనసులో ఉంచుకొని ప్రజలను రాజకీయ పార్టీలను కూడగట్టి ఎస్సీ ఎస్ టి వర్గీకరణ చట్టం తీసుకొచ్చిన అభినవ అంబేడ్కరే మందకృష్ణ మాదిగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి దార చిరంజీవి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మెంతినీ యాకయ్య మాదిగ సలహాదారు మెంతినీ వెంకన్న మాదిగ, కార్యదర్శి పెరకా ప్రసాద్ మాదిగ, శారద మాదిగ, కోశాధికారి పెరక కిరణ్ మాదిగ కార్యదర్శి పె రక రామస్వామి మాదిగ, పెరిక లాలయ్య మాదిగ, ఎం ఎంఎస్ నాయకురాలు మెంతిని పద్మ, పెరక స్టాలిన్ యోహాను బిట్టు వివిద కుల సంఘాల నాయకులు పీసా గ్రామ కమిటీ సభ్యులు పర్శక వీరస్వామి కోటెం రవి, బుర్కా శ్రీరాములు, భరత్ బీసీ సంఘం నాయకులు కాసుల వేణు ఆంజనేయులు, రామ్, సలీం, తదితరులు పాల్గొన్నారు .

# సకాలంలో సాగునీరు అందక ఎండిపోయిన పంటలు




## బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎండాకాలం కూడా చెక్ డ్యాములు చెరువులు మత్తడి పోశాయి

## ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజల కోసం పోరాడుతాం

## ఎండిన పంటలకు ఎకరాకు రూ. 25 వేలు చెల్లించాలని డిమాండ్

## - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల మార్చి 20 మేజర్ న్యూస్ (సూర్య):గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం చైతన్యవంతమైన గడ్డ అని దేవరుప్పుల ప్రాంతం పోరాటాలకి పెట్టిన పేరు ఈ ప్రాంతం నుండి కామారెడ్డిగూడెం షేక్ బందగి కడవెండి నల్ల నర్సింహులు దొడ్డి కొమరయ్య ధర్మాపురం నుండి ఠాను నాయక్ ఎందరో పోరాట పటిమ చాటిన నాయకుల గడ్డ దేవరుప్పుల గడ్డ అని ఈ ప్రాంతంలో రైతుల కోసం చెక్ డ్యాం లు కట్టించిన్నది ఎవరో మీ అందరికి తెలుసు గడిచిన 9 సంవత్సరాలు రైతుల కోసంఎండ కాలంలో కూడా చెరువులను మత్తడి పారించిన చరిత్ర మన ఎర్రబెల్లి దయాకర్ రావు దని మేము బీఆర్ఎస్ పార్టీ గా మాజీ మంత్రి ఎర్రబెల్లి నాయకత్వంలో ప్రతి పక్ష పాత్ర పోషించామని మాకు ప్రజలు ఇచ్చిన తీర్పుకు వంద శాతం మేము ప్రతి పక్ష పాత్ర పోషించి ప్రజలు రైతుల కోసం పోరాటాలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ అత్యుత్సాహంతో ఒక్కరిని జైలుకి పంపిస్తే పది మంది పోరడడానికి సిద్ధంగా వున్నామని అన్నారు. రైతులకు నీరు అందించలేని కాంగ్రెస్ అసమర్ధ పాలన రైతుల పాలిట శాపంగా మారిందని సాగునీరు అందక ఎండిన పంట పొలాలకు గాను రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నేటి నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం

### ఏర్పాట్లు పూర్తిచేసిన విద్యాధికారులు



భీమదేవరపల్లి, మార్చి 20(మేజర్ న్యూస్ సూర్య):టెన్త్ వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు), మోడల్ స్కూల్ రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎంఈఓ సునీత రాణి తెలిపారు.టెన్త్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు పరీక్షలు నేటి నుంచి ప్రారంభమై ఏప్రిల్ 2 తో ముగియనున్నాయి. నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు జరగనున్నాయి. మండల వ్యాప్తంగా రెండు పరీక్ష కేంద్రాల్లో 352 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈఓ వెల్లడించారు. పరీక్షల నిర్వహణ పై ఇన్విజిలేటర్లకు గురువారం ఎంఈఓ సునీత రాణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## 'పది' పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు



భీమదేవరపల్లి, మార్చి 20(మేజర్ న్యూస్ సూర్య):టెన్త్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పరీక్షకు కేటాయించిన సిబ్బంది, పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులు తప్ప ఇతర వ్యక్తులు ఉండకూడదని సూచించారు. పరీక్ష కేంద్రాలకు ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని అన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించినట్లు చెప్పారు. పోలీస్ శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

## మహంకాళీ దేవాలయం లో పూజలు

### నిర్వహించిన మాజి ఎమ్మెల్యే



వరంగల్ ప్రతినిధి మార్చి20 మేజర్ న్యూస్(సూర్య) ఖిల్లా వరంగల్ మండలం రంగసాయిపేట లోని మహంకాళీ దేవాలయంలో జరిగిన ఉత్సవాల్లో వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.భక్తుల మధ్య భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి,సంప్రదాయాల ప్రతిబింబం.ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను అని నన్నపునేని నరేందర్ అన్నారు.అనంతరం నాయకులు,కార్యకర్తల తో కలిసి ఆలయ అభివృద్ధి కి కావాల్సిన ఏర్పాట్లు, భక్తులకు మెరుగైన సౌకర్యాలపై మాజీ ఎమ్మెల్యే ఆలయ కమిటీతో చర్చించారు.తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# 48 గంటల్లో సాగునీరు అందించకపోతే

# చలో పంప్ హౌస్ కార్యక్రమం చేపడతాం







### పూర్తిచేసిన పనులను ప్రారంభించకుండా జాప్యం చేస్తున్న కాంగ్రెస్

### అభద్రతా భావానికి గురవుతున్న కడియం శ్రీహరి

ధర్మసాగర్ మార్చి 20 (మేజర్ న్యూస్) రాబోయే 48 గంటల్లో రైతులకు సాగునీరు అందించకపోతే టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో చలో కార్యక్రమాన్ని చేపడతామని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడియం శ్రీహరి అభద్రతాభావానికి గురవుతూ అధికారులు చెప్పిన మాటలు వినకుండా దేవాదుల మూడో ఫేస్ ప్రారంభ కార్యక్రమానికి హుటాహుటిన ఇరువురు మంత్రులు వేసుకొని హెలికాప్టర్ వేసుకొని ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. ఎంతో అనుభవజ్ఞుడు, రెండుసార్లు మంత్రిగా చేసినవాడు, రాష్ట్రానికి మాజీ ఉపముఖ్యమంత్రి, 10 సంవత్సరాలు బిఆర్ఎస్ లో, పది సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు అనుభవించి ఉన్నప్పటికీ తొందరపాటు చర్యలతో నియోజకవర్గంలో అభాసు పాలయ్యే కార్యక్రమాలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. ప్రజాధనం దుర్వినియోగం చేయడంతో పాటు తన దుందుడుకు చర్యల వల్ల అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు. దేవాదుల మూడో ఫేసు కార్యక్రమానికి అధికారులు (మార్చి 20) తేదీ సమయాన్ని ఇచ్చినప్పటికీ ఆయన తొందరపాటు చర్యలతో మోటార్లు ఆన్ గాక హెలికాప్టర్ తో వెను తిరగాల్సి వచ్చిందని అన్నారు. కడియం శ్రీహరి, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో రైతులు తమ పంట పొలాలను ఎండబెట్టుకునే దుస్థితి వచ్చిందని వారు అన్నారు. కడియం శ్రీహరి ఐరన్ లెగ్ అని ఆయన మాట్లాడారు 2003లో శిలఫలకం వేసిన తర్వాత 17 నెలల తర్వాతనే సాగు నీరు వచ్చిందని, 146 కోట్లతో టెక్స్టైల్ పార్కును రూపొందించుకున్న అనంతరం ఆయన ఉప ముఖ్యమంత్రి కావడంతో అది పోయిందని, 2008లో సౌత్ కెనాల్ నుండి నీరు అందించే విషయంలో తన దుందుదురుకు చర్యలతో అధికారుల వద్ద తీసుకున్న కీని నీళ్లలో పడవేశాడని, 2785 కోట్లతో నిర్మించ తలపెట్టిన 9.2టీఎంసీ నీటి సామర్థ్యం గల ప్రాజెక్టు క్యాన్సిల్ అయిందని, ఇవన్నీ కడియం శ్రీహరి ఐరన్ లెగ్గుకు నిదర్శనం అని ఆయన విమర్శించారు. దేవన్నపేటలోని సర్జికల్ ఫూల్, 43 కిలోమీటర్ల టన్నెల్ పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించుకోవడానికి చేతకావడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చింది కరువు తెచ్చిందన్న చందంగా పంటలు ఎండిపోతున్న మోటార్లను ప్రారంభించకపోవడం శోషనీయం అన్నారు. మోటార్ల ప్రారంభోత్సవంలో హడావిడి చేసిన కడియం శ్రీహరి ప్రోటోకాల్ మర్చిపోయారని అన్నారు. జిల్లాకు సంబంధించిన ఇద్దరు మంత్రులు కొండా సురేఖ, దానసరి అనసూయ (సీతక్క), హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లకు ఎలాంటి సమాచారం లేకుండానే మోటార్లను ప్రారంభిస్తామనుకున్న కడియం శ్రీహరి భంగపడ్డారని ఆయన అన్నారు. మోటార్లను ప్రారంభించడానికి ఆస్ట్రియా దేశానికి చెందిన నిపుణులు రావాల్సి ఉందని ఈ మోటార్లు ఆస్ట్రియా దేశానికి సంబంధించిన వన్న విషయాన్ని మరిచిపోయిన కడియం శ్రీహరి హడావిడి సృష్టించి మరొకమారు అధికారులకు తలవంపులు తీసుకొచ్చాడు అని ఆయన తీవ్రంగా విమర్శించారు. సుదీర్ఘ అనుభవం ఉండి భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా కొనసాగిన కడియం శ్రీహరి ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను హడావిడిగా పిలిచి అసెంబ్లీలో సామాజక అంశాలపై చర్చలు నడుస్తున్నప్పటికీ రాత్రి పడుకుని ఉదయం మోటార్లను ప్రారంభించటం చేసుకున్న తర్వాతే వెళ్తానని ధంబాలు పలికిన కడియం నియోజక వర్గానికి చేసింది ఏమీ లేదని అన్నారు. నేడు తాను దేవన్నపేటలోని సర్జికల్ పూల్, టన్నెల్ పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడానని నేడు ప్రారంభోత్సవానికి సిద్ధంగా మోటార్లు ఉన్నాయని ఆస్ట్రేయా దేశం నుంచి వచ్చిన నిపుణులు సైతం ఉన్నారని సాగునీరు విడుదలపై ప్రభుత్వం అలసత్వం వహిస్తే రాబోయే 48 గంటల్లో బిఆర్ఎస్ పార్టీ పక్షాన రైతులను సమీకరించి చలో దేవన్నపేట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బందారు రవీందర్, మండల అధికార ప్రతినిధులు భైరపాక జోజి, బేరే హరీష్, మధుకర్, బొడ్డు ప్రతాప్ ,కోర్నేలు, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రమేష్, చేరాలు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మకం

శాయంపేట, మార్చి 20, మేజర్ న్యూస్ సూర్య : ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపునకు శాసనసభలో చట్టబద్ధత తీసుకురావడం చారిత్రాత్మకమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే న్యాయస్థానం తీర్పు అనుసరించి ఎస్సీ ఉప కులాలను సామాజిక,ఆర్థిక, విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లను కల్పిస్తూ చట్టబద్ధత తీసుకువచ్చి వారి సుదీర్ఘ పోరాట కలలు సహకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల వాయిదా వేసి, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి చట్టబద్ధత చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర అభినందనీయమని కొనియాడారు. బీసీలకు సామాజిక న్యాయం కల్పించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు వెంటనే చట్టబద్ధత కల్పించి, బీసీల యొక్క కలలను సహకారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిందం



రవి, బాసని మార్కండేయ, వైనాల కుమారస్వామి,వలి హైదర్, మామిడిపల్లి సాంబయ్య, రాజ్ కుమార్, గట్టయ్య, ఎండి రఫీ, కుమార్, రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాన ప్రతిపక్షంగా రైతులకు బీఆర్ఎస్ మద్దతు

## తెలంగాణ కొమురయ్యను పరామర్శించిన మల్లన్న టీం



శాయంపేట, మార్చి 20, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దామర కొండ కొమురయ్య ఇటీవల అనారోగ్యానికి గురై కిడ్నీ ఆపరేషన్ చేయించుకోగా తీన్మార్ మల్లన్న టీం సభ్యుడు భూపాలపల్లి ఇన్చార్జ్ రవి పటేల్ గురువారం ఉద్యమకారుడు బిసి నాయకుడు దామర కొండ కొమురయ్య ఇంటికి వెళ్లి పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురయ్య పటేల్ తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసి జైలుకు పోయాడని, తెలంగాణ సాధించుకున్న కూడా బీసీ ఉద్యమంలో పోరాటం చేస్తున్న బీసీ ఉద్యమ నాయకుడు తెలంగాణ కొమురయ్య అని అన్నారు. కొమురయ్య త్వరగా కోలుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కొమురయ్య కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు గుండు కరుణాకర్, సామల చంద్రశేఖర్, సమ్మయ్య, అజయ్, రైతు సీను, డి అనిల్, తదితరులు పాల్గొన్నారు

## అంకెల గారడీ బడ్జెట్

### - వ్యవసాయ,సంక్షేమ రంగాలను విస్మరించిన

### - మాజీ అధ్యక్షుడు

### బింగి రమేష్ యాదవ్ ...




మరిపెడ,మార్చి 20,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ బీజేపి మరిపెడ మండల మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ బడ్జెట్లో బడుగు,బలహీన వర్గాలు,దళితులు, గిరిజనులు,మహిళలు, నిరుద్యోగ యువత కోసం తగిన విధంగా నిధులు కేటాయించలేదని ఆయన ఆరోపించారు.వ్యవసాయ, సంక్షేమ రంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు.గత బడ్జెట్లో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండానే,కొత్త బడ్జెట్లో ఆశాజనకమైన కేటాయింపులు లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్,వృత్తి నైపుణ్య అభివృద్ధి కోసం సరైన నిధులు కేటాయించలేదని విమర్శించారు.కుల వృత్తులపై ఆధారపడిన దళితులు,గొల్ల కురుమలు, ముదిరాజులు,గంగపుత్రులు, గౌడ కార్మికులు,చేనేత వృత్తిదారులు,బీడీ కార్మికులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, చిన్న,భారీ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం తగిన నిధులు కేటాయించలేదని బింగి రమేష్ యాదవ్ అన్నారు.పేదల కోసం కేవలం పత్రాలపై మాత్రమే ప్రణాళికలు కనిపిస్తున్నాయని,అమలు విషయంలో స్పష్టత లేదని తెలిపారు.బిజేపీ పార్టీ ఈ బడ్జెట్ను పూర్తిగా పేదలను విస్మరించినదిగా చూస్తోందని,రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బింగి రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్ పాల్గొన్నారు.









### ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలి

### బోనస్ అని బోగస్ మాటలు చెప్పిన కాంగ్రెస్

### రేవంత్ రెడ్డి ఒక బ్రోకర్

### రైతులపై చిత్తశుద్ధి లేని రేవంత్ రెడ్డి పదవిలో ఉండడం సిగ్గు చేటు

### రైతులకు అండగా దేవరుప్పుల మండల కేంద్రంలో రైతు నిరసన కార్యక్రమం

### పంట నష్టంపై అంచనా వేయాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

### కామరెడ్డిగూడెంలో ఎండిన పంటలను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల మార్చి 20 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో గురువారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఫెల్యూర్ అయిందని అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఇంకా అవే గారడీ మాటలతో కాలం వెళ్ళదీస్తుందని హెద్దేవ చేశారు. ఇప్పటికి 454 మంది రైతులు చనిపోయారని టీడీపీ హయంలో దేవాదుల పనులు ప్రారంబిస్తే 10 ఏండ్లు ఆ పనులను పండబెట్టింది కాంగ్రెస్ కాదా అని, మళ్ళి కేసిఆర్ హయంలో దేవాదుల పూర్తి 15 నెలలు గడిచిన మంజూరు అయిన పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని, కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపింది మీరు కాదా అని కాంగ్రెస్ మోటర్లకు బిల్లులు ఎందుకు చెల్లిస్తలేదని యశ్వంతపూర్ వాగు, బయ్యన్న వాగు, ఆకేరు వాగు ఎందుకు ఎండింది మీరు కొత్తగా ఏ ప్రాజెక్టులు కట్టకున్న పర్వాలేదు కాని ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి రైతన్నలకు సాగు నీరు ఇవ్వండని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ 1 ద్వారా 5.18 టీఎంసీలు ఫేజ్ 2 ద్వారా 7.25 టీఎంసీలు ఫేజ్ 3 ద్వారా 25.75 టీఎంసీల నీటిని ఏడాది పొడవునా పంపింగ్ చేసేలా నిర్మిస్తే

కనీసం ఆ నీటిని ఎలా వాడుకోవాలో తెలియని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా వరంగల్, హనంకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సిద్ధిపేట ,సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 5 లక్షల 57 వేల ఎకరాలకు 2 పంటలకు సాగు నీరు ఇచ్చేలా కేసీఆర్ రూపకల్పన చేస్తే కాలువలో తుమ్మలు మొలిచే పరిస్థితి వచ్చిందని, దేవాదుల మూడవ దశ కింద 14 వందల 94 కోట్లతో రామప్ప చెరువు నుండి ఉనికిచెర్లకు టన్నెల్, దేవన్నపేట వద్ద పంప్ హౌస్ పనులు కేసీఆర్ పూర్తి చేస్తే అది మేమే పూర్తి చేసాం అనడానికి సిగ్గనిపిస్తలేదా? దేవన్నపేట పంప్ హౌస్ వద్ద ఉన్న భారీ సామర్థ్యం గల మోటార్లు ఎలా పని చేస్తాయో కూడా తెలియనీ ఈ మంత్రులు గాలి మోటర్ ఏసుకొని పోయి మరీ ఆన్ చెయ్యబోతే అది కూడా ఆన్ కాలేదు. ఈ మోటార్ పంపులు ఆన్ చేయడానికి ఆస్ట్రేలియా సాంకేతిక నిపుణులు రావలసింది ఉండగా హడావిడిగా వెళ్లి మాన్యువల్ గా ఆన్ చెయ్యబోతే అధికారులు మోటార్లు దెబ్బ తింటాయని చెబితే వెనుదిరిగింది మీరు కాదా ? ప్రజాధనాన్ని వృధా చేస్తూ, కాలయాపన చేస్తుంది మీరు కాదా? రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ రైతుబంధు ప్రవేశపెట్టి సంవత్సరానికి 2 సార్లు ఇస్తే మూడో పంటకి ఎందుకు ఇయ్యరు అన్నవాళ్ళు ఎటు పోయారు ఇప్పుడు, కనీసం కేసిఆర్ ఇచ్చింది కూడా ఇవ్వడానికి శాతనైతలేదా రైతు చనిపోతే వారి కుటుంబం ఆగం కాకూడదని కేసిఆర్ రైతు భీమ పెడితే 15 నెలల మీ పాలనలో చనిపోయిన రైతుల కుటుంబాలను ఆగం చేసింది మీరు కాదా? పండిన ప్రతీ పంటకి బోనస్ అన్నారుగా ఎంత మంది రైతులకు ఇచ్చారు బోనస్ అని అన్ని బోగస్ మాటలు చేపితిరి బోనస్ ఎగ్గోడితిరి. రైతు రుణ మాఫీ అన్నారు ఏ ఒక్క ఊరిలో నైన పూర్తిగా రుణ మాఫీ అయినదా రైతుల భూములు గుంజుకునే ప్రయత్నం చెస్తే కోర్టు మొట్టికాయలు వేస్తే వెనుతిరిగింది మీరు కాదా మీ ఎమ్మెల్యే లే అసెంబ్లీ సాక్షిగా అంటున్నారు కదా నీటి సమస్య, కరెంట్ సమస్య ఉంది అని మీకు వినపడతలేవా ? గతంలో కేసీఆర్ కాలువలు సరిగ్గా లేకున్నా రిజర్వాయర్లు, చెరువులు నింపి ఎండాకాలం సైతం మత్తడి పోసేలా నీళ్ళు ఇస్తే ఇప్పుడు ఆ నీళ్ళు ఎటుపోయాయ్ 300 వందల కోట్లతో పాలకుర్తి రిజర్వాయర్, కాలువ మరమ్మత్తులకు పనులు ప్రారంభిస్తే ఆపింది మీరు కాదా? మీ వల్ల భూగర్భ జలాలు సైతం పడిపోతున్నాయీ ఇప్పటికైనా కళ్ళు తెరవండి రైతులను ఆగం చెయ్యకండి రైతులకోసం, నీళ్ల కోసం ఎంతవరకైనా వెళ్తా. రైతులకు సాగు నీరు అందించి, ఎండిన ప్రతీ పంటకి నష్ట పరిహారం ఇవ్వాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను అని అన్నారు. అనంతరం ఎండిన పంట పొలాలకు సంబంధించి పంట నష్టంపై అంచనా వేయాలని ఎమ్మార్వోకు రైతు సంఘాల నాయకులు రైతులు బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ పార్టీ మండల ముఖ్య నాయకులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాలు..

## పలువురికి తీవ్ర గాయాలు








భీమదేవరపల్లి, మార్చి 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గురువారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ సమీపంలో సాయంత్రం ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో మంగళపల్లి గ్రామానికి చెందిన పార్నంది ఆంజనేయులు, పరకాలకు చెందిన శనిగరపు అనిల్ ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు పరిశీలించారు.

**మాణిక్యపూర్ లో రోడ్డు ప్రమాదం..**

మండలంలోని మాణిక్యపూర్ గ్రామంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్, సైకిల్ ఢీ కొట్టిన ఘటనలో కొమిరే సంపత్, కేతిరి మల్లారెడ్డి ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 సాయంతో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. సంపత్ తలకు తీవ్ర గాయం కాగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్ఐ దివ్య తెలిపారు.

### ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి..



కేసముద్రం,మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): ప్రమాదవశాత్తు బోలే షావలి (55) అనే వ్యక్తి బావిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై మురళీధర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. రంగాపురం గ్రామానికి చెందిన మృతుడు షేక్ బోలే షావలి దేవుని పండగ కోసం వెళ్లి త్రాగిన మైకంలో గ్రామ శివారులోని గుగులోత్ చంద్రు కు చెందిన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. బుధవారం మధ్యాహ్నం సమయంలో చుట్టుపక్కల వారు గమనించి విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించడం తోపాటు మృతుని కుమారుడు సద్దాం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళీధర్ రాజు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

**పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు..**

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**



కేసముద్రం, మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో గురువారం మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి, మండలాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఎంపికైన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని,పరీక్ష జరిగే సమయాలలో పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ల మూసివేత, 144 సెక్షన్ విధించడం,తదితర అన్ని విషయాలు సంబంధిత తహసీల్దారులు, చీఫ్ సూపరింటెండెన్స్, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిం చాలని సూచించారు. పరీక్షల సమయాలలో ప్రయాణ సదుపాయం టైం టు టైం బస్సులు నడపాలని తెలిపారు. వేసవి కాలంలో నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు, ఓ ఆర్ ఎస్, అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# పదవ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**గూగుల్ మీట్ ద్వారా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను చీఫ్ సూపరిన్టెండెంట్లతో సమీక్షించిన కలెక్టర్**



వరంగల్, మార్చి 20, మేజర్ న్యూస్ సూర్య,నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు .గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నుండి గూగుల్ మీట్ ద్వారా 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లపై పరీక్ష కేంద్రాల సూపరిటెండెంట్ లతోజిల్లావ్యాప్తంగా ఉన్న 49 పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, గుర్తించిన పరీక్షల కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు తదితర అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ జారీచేసిన నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుప్రక్కల సిఆర్పి 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ చీఫ్ సూపర్డెంట్ లకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ అంటూ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి, విజయలక్ష్మి విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, చీఫ్ సూపరిన్నెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీ..



కేసముద్రం, మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య):ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన నేపథ్యంలో గురువారం ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి పార్టీ జాతీయ నాయకులు,జిల్లా ఇంచార్జ్ గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు,మందుల కృష్ణమూర్తి,సోమారపు మదర్,మాంకాల సారయ్య, పాల్వాయి మల్లేష్ ,మిట్టగడుపుల జలంధర్, జల్లే ఏకాంబరం, ఎంఎస్పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వల్లందాసు రవి, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు వల్లందాస్ మహేష్,మాజీ ఎంపిటిసి కొమ్ము స్వాతి రాహుల్, జల్లంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండలాధ్యక్షునిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం.

**మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్**




స్టేషన్ ఘనపూర్, మార్చి20,మేజర్ న్యూస్(సూర్య):గత రెండు మూడు రోజుల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మండల అధ్యక్షుని మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న నాయకులారా ఖబర్దార్ అని మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్ హెచ్చరించారు. గురువారం వసంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు తెలియకపోతే తెలుసుకోవాలని పార్టీ నష్టపోయేలా పార్టీ ప్రతిష్ట దెబ్బతినేలా మండల పార్టీ అధ్యక్షుడు మీద చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. జూలుకుంట్ల శిరీష్ రెడ్డిని గతంలో పీసీసీ అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో స్టేషన్ ఘనపూర్ న్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇంద్ర నాయకత్వంలో స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షునిగా నియమించడం జరిగిందన్నారు. అప్పటినుండి మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు పార్టీకి కట్టుబడి పార్టీ కార్యక్రమాలను నిర్వహించుకుంటూ పార్టీకి విధేయుడుగా ఉంటూ అహర్నిశలు కృషి చేస్తున్నాడని తెలిపారు. వారి కుటుంబమే కాంగ్రెస్ కుటుంబమని ఆయన గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ విభాగంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా పనిచేశారని సొంత పార్టీ నాయకులను విమర్శించేటప్పుడు కొంచెం ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి ఆ రోజులలో ఆ విధంగా కష్టపడితేనే శాసనసభ్యులు కడియం శ్రీహరి ఈరోజు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఆయన కష్టాన్ని గుర్తించి ఇవ్వడం జరిగిందన్నారు. గత నెల రోజుల ముందు పార్టీని దెబ్బతీసే విధంగా చేసిన వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నకు పట్టిన గతి మీకు పడుతుందని మీరు నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయితే మన ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు దృష్టికి తీసుకెళ్లాలని హితవు పలికారు. ఈ సమావేశంలోఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, యూత్ నాయకులు తాటికొండ వినయ్, చింత సామెల్, సింగాపురం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం....





మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్),మార్చి20,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పూర్తి భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిల్పూర్ మండలానికి సంబందించిన 49మంది లబ్ది దారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 49లక్షల 05వేల 684రూపాయల విలువ గల చెక్కులను అలాగే 49మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 17లక్షల 33వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 98మంది లబ్ధిదారులకు 66లక్షల 39వేల 184రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 4వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరు అయినా 3,500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అదనంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో 1500ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయని అన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. 16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, రైతులకు, యువతకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో రానున్న రోజులలలో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పోట్ల పల్లి శ్రీధరరావు,మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్,తహసిల్దార్ సరస్వతి,ఆర్ ఐ వినీత్,జిల్లా నాయకులు పోలేపెల్లి రంజిత్ రెడ్డి,ఇసాక్,బొమ్మి శెట్టి బాలరాజు,స్వామి నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ








మహబూబాబాద్ టౌన్, మార్చి 20, మేజర్ న్యూస్(సూర్య):పదవ వతరగతి విద్యార్థులకు ప్రారంభం కానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకువాసవి క్లబ్ ఇంటర్నేషనల్వాసవి క్లబ్ హెూమ్ వేమిశెట్టి కిషోర్ (గవర్నర్) ఆధ్వర్యంలో ఎగ్జామ్ పాడ్స్ ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్సిల్లు, పెన్నులు, స్కేల్స్ పంపిణీ చేశారు. 10వతరగతి విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులకు ఉన్నత విద్య పటిష్టంగా ఉంటేనే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కర్లపాటి హరిప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి వొల్లాల సాయి కృష్ణ, కోశాధికారి మిత్తింటి ఉపేందర్,
మరియు సభ్యులు చిదిరాల ఉమాశంకర్, కొండ్లె శ్రీనివాస్, బోనగిరి రాము, చిదిరాల రవిశంకర్. మరియు ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు ఉమా మేడం తదితరులు పాల్గొన్నారు

## అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



ఇనుగుర్తి, మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద గురువారం అక్షయపాత్ర ఫౌండేషన్ సమక్షంలో చిన్నాల ప్రశాంత్ ప్రయాణికుల, బాటసారుల దాహం తీర్చడానికి కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు.చలి వేంద్రమును మండల ఇంచార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్ గ్రామ,కార్యదర్శి లక్ష్మీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నాల ప్రశాంత్ మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ కు సహకరిస్తున్న చెడుపాక రఘు, చిన్నాల కట్టయ్య, గుజ్జునూరి లక్ష్మయ్య మరియు మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొమ్మనబోయిన మహేందర్, నద్దునూరి ప్రశాంత్, సింగిరెడ్డి రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూల మలుపు ల వద్ద వున్న చెట్లను తొలగించిన పోలీసులు..







నడి కూడ మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం కంఠాత్మకూరు గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద%శీ% లో ఇద్దరు మృతి చెందగా ఒకరు గాయాల పాలైన సంఘటన తెలిసిందే అయితే గ్రామంలోని మూల మలుపు వద్ద చెట్లు ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి గురువారం అట్టి స్థలాన్ని సందర్శించిన ట్రైని ఐ పి ఎస్ మనన్ బట్ మరియు దామెర ఎస్ ఐ. అశోక్ గ పరకాల నుండి హనుమకొండ కి వెళ్ళు రహదారిలో కంటాత్మ కూర్ వద్ద ప్రమాదాలు నివారించుటకుగాను,రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జెసిబి సహాయం తో చెట్లను తొలగించినట్లు తెలిపారు. ప్రత్యక్షంగా అక్కడే ఉండి పనులు చేపించడం చూసిన గ్రామ ప్రజలు మరియు వాహన చోదకులు ట్రైనింగ్ ఐపీఎస్ దామర ఎస్సై ని అభినందించారు.